ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 29-09-2026 పేజీలు : 16



## ముల్కనూర్‌లో మద్యం షాపుల ఇష్టారాజ్యం!

- రాత్రి 9 గంటలకే వైన్స్ బంద్.. బెల్ట్ షాపుల్లో మాత్రం విక్రయాల జోరు!
- క్వార్టర్‌పై రూ.40, బీరుపై రూ.50 అదనపు వసూళు
- సిట్టింగ్ షాపుల్లో అపరిశుభ్రత.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ముల్కనూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మద్యం దుకాణాల నిర్వహణపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి 9 గంటలకే వైన్స్ దుకాణాలు మూతపడుతున్నప్పటికీ, బెల్ట్ షాపుల్లో మాత్రం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలు

15 పేజీలో...

# నాడు సైమన్ గో బ్యాక్..

## రానున్న రోజుల్లో సర్ గో బ్యాక్...

- ప్రతిదిన్ కాంక్లేవ్‌లో ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్ అంశంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

13 పేజీలో...

ఢిల్లీ: సైమన్ గ్యోబాక్ నినాదం కింద నాడు దేశం ఏకమైనట్లు, రానున్న రోజుల్లో సర్ గో బ్యాక్ నినాదం కింద దేశం ఏకమవుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో అస్సాం దిన పత్రిక ప్రతిదిన్ కాంక్లేవ్‌లో ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్ అంశంలో పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అభిప్రాయాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి వెల్లడించిన అభిప్రాయాలు ఆయన మాటల్లో....

సైమన్ గోబ్యాక్ ఉద్యమం గుర్తుంది కదా..? 1919లో భారత ప్రభుత్వ చట్టం అమలు, దేశంలో పాలనా నిబంధనలు సమీక్షకు 1928లో సైమన్ కమిషన్ ను నియమించారు. అందులో ఏడుగురికి




ఏడుగురు బ్రిటిషర్లు ఉంటే మాకు ఏం న్యాయం ఏం జరగుతుందని లాలా లజపతి రాయ్ ఉద్యమం లేవదీశారు. సైమన్ గో బ్యాక్ నినాదాన్ని ఇచ్చారు.



## ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజావాణి సమాచార బోర్డుపై కనిపించని అధికారి పేరు

తెలకపల్లి, సెప్టెంబర్ 28 ( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది మండల పరిషత్ కార్యాలయం హాలు వద్ద ప్రతి సోమవారం ప్రజావాణిని నిర్వహిస్తున్నారు పక్కనే ఉన్న సమాచార హక్కు చట్టం బోర్డుపై ఎంపీడీవో పేరు లేకపోవడం విడ్డూరంగా మారింది సమస్యల పరిష్కారానికి కార్యాలయానికి వస్తున్న ప్రజలు బోర్డు ను చూసి ఎంపీడీవో పేరు లేకుండా గతంలో పనిచేసిన అధికారుల పేర్లు సెల్ ఫోను నెంబర్లు ఉండడంతో తమ సమస్యలు చెప్పుకోవడంలో ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారుల పేర్లు ఫోను నెంబర్లు మొక్కుబడిగా కాకుండా స్పష్టంగా తెలియజేసే విధంగా రాయించాలని ప్రజలు కోరుతున్నారు.

## నాసిరకం పనులతో సీసీ రోడ్డు నిర్మాణం!

- అధికారుల నిర్లక్ష్యమా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా?
- గిరిజన గ్రామాల అభివృద్ధిని పట్టించుకునేవారేరీ?
- కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ఆడిట్ నిర్వహించాలి



లింగాపూర్ సెప్టెంబర్ 28(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని,చోర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చోర్పల్లి గ్రామ పరిధిలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాసిరకం సామగ్రిని ఉపయోగిస్తున్నారనే ఆరోపణలతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత

7 పేజీలో...

## నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్లు

-కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు

-బ్లాస్టింగ్‌తో ఇళ్లు బీటలు.. దుమ్ము, ధూళితో ప్రజలకు అవస్థలు

-నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

జిన్నారం/ సెప్టెంబర్ 28 విజన్ ఆంధ్ర న్యూస్)లి జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 210లో నిర్వహిస్తున్న రాక్సాండ్, ఏఏఏ స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

14 పేజీలో...

## తెలంగాణ మెడికల్ విద్యార్థులకు ప్రభుత్వం తీరుతో నష్టం



- ప్రభుత్వం తెచ్చిన జీవో కారణంగా తెలంగాణ బిడ్డలు రక్షణలు కోల్పోయే ప్రమాదం ఉంది
- ఈ విపత్తుకు వ్యతిరేకంగా తెలంగాణ సమాజమంతా పోరాటం చేయాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

12 పేజీలో...

# హెచ్ఐవీపై కళా ప్రదర్శన ద్వారా అవగాహన

కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ సహాయ సహకారంతో కాటారం బస్టాండ్‌లో హెచ్ఐవీ--ఎయిడ్స్‌పై కళా ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళారంజని సందీప్ కళాబృందం ఆధ్వర్యంలో పాటలు, పల్లెసుద్దులు, నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ ప్రధానంగా రక్షణలేని లైంగిక సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి, కలుషిత సూదులు/సిరంజిల వినియోగం, హెచ్ఐవీ ఉన్న తల్లి నుంచి బిడ్డకు సంక్రమించడం వంటి మార్గాల్లో వ్యాపిస్తుందని వివరించారు. హెచ్ఐవీ సాధారణ అంటువ్యాధి కాదని, దానిపై ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవీ ఉన్న గర్భిణులకు సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా పుట్టబోయే బిడ్డకు వైరస్ సంక్రమించే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అందువల్ల ప్రతి గర్భిణీ హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపై వివక్ష చూపకుండా ప్రేమ, ఆప్యాయతలు చూపించాలని కోరారు. అలాగే ఉచిత హెల్ప్‌లైన్ 1097పై అవగాహన కల్పించడంతో పాటు క్యూఆర్ కోడ్ ద్వారా అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో పాంప్లెట్లు, పోస్టర్లు పంపిణీ చేయడంతో పాటు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో దిశ సీపీఎం జ్యోతి, సిఎస్ఓ సారయ్య, డిఎండిఓ సాయి, ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, మారి పీఎం సదానందాం, సూపర్‌వైజర్ రాజు, ఓఆర్‌డబ్ల్యూ రాజబాబు, సుప్రజ, రేణుక సిబ్బంది పాల్గొన్నారు. కళాకారులు పోలేపాక సందీప్, కృష్ణంరాజు, రాజు, రజిని, వెన్నెల కళా ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకున్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి సన్మార్గం లో నడిచి మంచి అలవాట్లను అలవరుచుకోవాలి

## - మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి

భూపాలపల్లి సెప్టెంబర్ 28(విజన్ ఆంధ్ర )యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించేందుకు నశా ముక్త్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జెడ్పి ఎస్ఎస్ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం, భవిష్యత్తుపై పడే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.నిపుణుల ప్రసంగాలు తదితర కార్యక్రమాలునిర్వహించారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల వైపు యువత దృష్టి సారించాలని నిర్వాహకులు సూచించారు.యువతను మాదకద్రవ్యాల వ్యసనం నుంచి కాపాడేందుకు కుటుంబ సభ్యులు, విద్యాసంస్థలు, సమాజం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరంఉందని




వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ ఎన్సీడి ప్రోగ్రాం ఆఫీసర్ మురళీధర్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ఏ ఎన్ ఎంలు, ఆశ వర్కర్లు, హెడ్ మాస్టర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి క్రీడా ఉత్సవాల ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) జిల్లా క్రీడా అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రీడా ఉత్సవాలను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, విద్యార్థులను పరిచయం చేసుకుని, వారితో కలిసి కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యకు ప్రజా ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తోంది.

ఉదాహరణ కి బోల్లికుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలికి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగంతో పాటు ఇల్లు కూడా కల్పించడం ఇందుకు నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేకంగా



ప్రోత్సహిస్తోంది అని చెప్పారు.

భూపాలపల్లి క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, వారు పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలి అని చెప్పారు భూపాలపల్లిలో క్రీడలకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం." అని ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి, సంబంధిత అధికారులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల్కొండ లో డబుల్ బెడ్ రూముల బాగోతాలు

- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.
- సమాచారం ఇవ్వని అధికారాలు
- ఆందోళన చెందుతున్న దరఖాస్తు దారులు

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 28:- తెలంగాణ ప్రభుత్వశీ ప్రజా పాలన, గ్రామ సభలు ఏర్పాటు చేయగ డబల్ బెడ్ రూముల కోసం నిరుపేదలు దరఖాస్తుల నమోదు చేసిన రిజిస్టర్లు కనపడ కుండా పోయిన సంఘటనలు నిజామాబాదు జిల్లా బాల్కొండ లో వెలుగులోకి వచ్చింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న కుటుంబాలు దరఖాస్తులన్నీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారీగా పెట్టారు దీన్ని అదునుగా చేసుకొని కొంత మంది బ్రోకర్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటింటి సర్వే కోసం వస్తున్నారని తమ దరఖాస్తులు ఆన్లైన్ లో ఎక్కించడానికి కొంత సమర్పించుకుంటే మీ దర ఖాస్తూలు ఆన్లైన్ లో చేరుస్తామని ప్రచారం చేశారు, దింతో కొందరు తెలివిపరులు డబల్ బెడ్ రూమ్ ఎలాగైనా కావాలనే ఉద్దేశంతో తమ పేర్లను లోపాయికారి " ఆమ్యామ్యా యా " ఒప్పందంలో భాగంగా ఐదు నుండి 10 వేల వరకు నజరాణాలు ఇచ్చుకొని ఆన్లైన్ లో నంబర్లు ఉండేలా చూసు కున్నారని తెలుస్తుంది.తమ దరఖాస్తులు ఎక్కడా అని లబ్ధిదారులు ప్రస్తుత గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్ ప్రశ్నిస్తే నాకు తెలియదు పూర్వ గ్రామ కార్యదర్శి ని అడుగు అని,ఇదే విషయాన్ని మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి ప్రశ్నిస్తే, నాకు తెల్వద్ మాజీ కార్యదర్శిని అడుగు అని, అంటు తప్పించుకుంటున్నారు. ఈ విషయంలో న్యాయం చెయ్యాలని బాల్కొండ తహసీల్దార్ శ్రీనివాస్ తో సంప్రదిస్తే నాకు తెలియదు మండల అభివృద్ధి అధికారి ద్వారా నాకు ఇచ్చింది కేవలం లిస్ట్ మాత్రమే అని సమాధానం ఇస్తున్నారు. దింతో ఆందోళన చెందుతున్నరు.."తప్పులు చేసినోళ్ల సంపాదించుకొని పోయారని " నష్ట పోయింది ప్రజలే అంటున్న నిజామాబాదు జిల్లా




మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంస్కృతిక విభాగం అధ్యక్ష కార్యదర్శులు ప్రదీప్ కుమార్, నర్సింగరావు ఆరోపిస్తున్నారు.

బాల్కొండ లో 2వ విడుత డబుల్ బెడ్ రూము అనర్హుల జాబిత మరియు ఆన్లైన్ నంబర్లు ఉన్న వారి (99) మంది లబ్ది దారుల పేర్లు మండల అభివృద్ధి అధికారి ద్వారా తహసిల్దార్ బాల్కొండ గారికి అంద జేశారు జాబితాలో క్రమ సంఖ్య (01) నుండి(54) ఇంటి నంబర్ లు ఉండగా క్రమ సంఖ్య (01) నుండి (55)నుండి (99) వర్కు ఇంటి నెంబర్లు ఎందుకు చూపలేదో ? ఇదే లాజిక్కో అర్థం కావడం లేదని ప్రదీప్ కుమార్, నర్సింగ్ రావులు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూమ్ ల పంపిణీ "లక్కీ డ్రా" పేరుతో ప్రజానీకం ముందు డ్రామా ఆడి డబల్ బెడ్ రూమ్ ల ఎంపికల్లో ఉద్యోగులకు, ఆర్థికంగా, వ్యవసాయ భూములు,ఇల్లు ఉన్న వారికే ఇచ్చు కున్నట్లు ఆరోపణలు అనేకంగా ఉన్నాయన్నారు.ఇదే విషయం గురించి పత్రికల్లో వార్తలు కూడా వచ్చాయి. బాల్కొండ లో ఇల్లు లేని నిరుపేదలతో పాటు ఉమ్మడి కుటుంబాల్లో నివసించే వారందరికి ఎలాంటి వ్యవసాయ భూములు లేవని డబల్ బెడ్ రూముల ధరఖాస్తులకు " ఆన్లైన్ నంబర్ కోసం కొందరు డబ్బులు ఇచ్చిన వారి ధరఖాస్తుల కే ఆన్లైన్ నంబర్లు ఇచ్చారాని మాన్ పూర్ లక్ష్మీ, తలారి ప్రణతి,బి. శిరీష, యం.స్వప్న, బి. విజయ,బి. వందన, తాళారి

ప్రణతి, మొదటి విడుత ప్రజా పాలన లో (01-01-2024) బి.ఏల్. కే /సి 21/010,అలాగే గ్రామ సభలో(23-01-2024)దరఖాస్తులు చేసుకోగా రిజిస్టర్ లో క్రమ సంఖ్య (05) నమోదు చేసారని గత గ్రామ కార్యదర్శి విచారణ చేసి మా పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయలేదని తాళారి ప్రణతి,ఏం. పావని సుధా, పా. పా.రసీదు నెం బి.ఏల్. కే / సి 18/0064 , అలాగే గ్రామ సభలో రిజిస్టర్ లో క్రమ సంఖ్య (06), పైగా హైదరాబాద్ లోని జ్యోతి రావు పూలె ముఖ్య మంత్రి కార్యా లయంలో దరఖాస్తూ నెం 01112024 111239,బి. శిరీష పా. పా. రసీదు నెం బి.ఏల్. కే /సి 18/0063, అలాగే గత గ్రామ కార్యదర్శి నమోదు సంఖ్య 2092 05/6776623,ఫోన్ మెసేజ్ కూడా ఇచ్చారని,కానీ 2వ విడుత డబల్ బెడ్ రూముల్లో కూడా మా పేర్లు లేవని వారు ఆరోపించారు. ఆన్లైన్ వ్యవ హారంలో అనర్హుల జబితాలో ఆన్లైన్ నెంబర్ లేకుండానే సీరియల్ నెంబర్ 1 నుండి 407 వరకు ఇంటి నెంబర్లు ఉన్నాయ.కానీ 408 నుండి 987 ఆన్లైన్ నుంబర్లు ఇచ్చి, ఇంటి నెంబర్లు ఎందుకు చూయించ లేదని పైగా ఆన్లైన్ నంబర్లు కేటాయించిన లబ్ది దారులందరూ ఉన్నత సంపన్న వర్గాల చెందిన కుటుంబాల వారు కావడం విశేషం.ఇందులో కింది స్థాయి నుండి ఎం. పి .డి.ఓ స్థాయి వరకు ఎంత అవినీతి జరిగిందో అర్థం అవుతుందని జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సంఘాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై సబ్ కలెక్టర్ స్థాయి అధికారి నెతృత్వంలో విచారణ చేస్తే నిజ నిజాలు బయటికి వస్తాయని శుక్రవారం వారం రోజున జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు.

ఇలా చేస్తే ఏ సమస్య రాదు

బాల్కొండ లో 2 వ విడుతా డబల్ బెడురూము ల జాబితను రద్దు చేయాలనీ బాల్కొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల సునీల్ కుమార్ గారికి విజ్ఞప్తి చేసారు. లేని పక్షంలో పార్టీకి మీకు చెడ్డ పేరు వస్తుందని అయన విజ్ఞప్తి చేస్తూ రెండో విడుతా డబల్ బెడ్ రూముల ఎంపిక బాల్కొండలోని అన్ని కులాల పెద్ద మనుషు లతో లబ్ధిదారుల ఎంపిక చేయిస్తే ఎలాంటి సమస్యలు రావని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సీసీ నస్పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర దిగ్భ్రాంతి మృతుల కుటుంబాలకు రూ.25 వేలు, క్షతగాత్రులకు రూ.10 వేల చొప్పున వ్యక్తిగత ఆర్థిక సాయం ప్రకటన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశం



నస్పూర్ (వంచిర్యాల), సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల జిల్లా సీసీ నస్పూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లారీ, ఆటో ఢీకొన్న ఘటనలో మందమర్రి మండలానికి చెందిన ముగ్గురు మహిళలు దుర్మరణం చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తూ, తన వ్యక్తిగత నిధుల నుంచి ఒక్కో కుటుంబానికి రూ. 25,000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందజేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ముగ్గురు క్షతగాత్రులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున వ్యక్తిగత సాయం అందించనున్నట్లు తెలిపారు. ప్రమాద విషయం తెలియగానే మంత్రి వెంటనే మంచిర్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, క్షతగాత్రులకు తక్షణమే నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని హైదరాబాద్ నుంచే స్వయంగా పర్యవేక్షిస్తున్నానని, బాధితులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

## పదవుల కోసం పాకులాడేవారు ఉద్యమకారులు కారు

## ప్రజల పక్షాన నిలబడి పాలకులను ప్రశ్నించేవాడే నిజమైన ఉద్యమకారుడు




భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ అధికారానికి దగ్గరవుతూ, తమను తాము ఉద్యమకారులుగా చెప్పుకునేవారు ప్రజలను వంచించడమే అవుతుందని తెలంగాణ విద్యావంతుల వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాధండి దేవేందర్ అన్నారు. ఉద్యమకారుడి ప్రధాన లక్ష్యం పదవి, అధికారం కాదని, ప్రజల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడటమేనని ఆయన పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సందర్భానుసారంగా పార్టీలు మారుతూ, అదే సమయంలో "మేమే ఉద్యమకారులం" అంటూ ముసుగు వేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పాలకులు ఏ పార్టీకి చెందిన వారైనా ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించడం, ప్రభుత్వ విధానాల్లో లోపాలను ఎత్తిచూపడం, ప్రజల సమస్యలపై పోరాడటం ఉద్యమకారుడి బాధ్యత అని దేవేందర్ అన్నారు. ఉద్యమకారుడి విలువ అతను పొందిన పదవుల్లో కాదు.. ప్రజల కోసం నిలబడిన తీరులో ఉంటుందని స్పష్టం చేశారు. పదవి లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ, అధికారాన్ని ప్రశ్నిస్తూ, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడేవారే నిజమైన ఉద్యమకారులని అన్నారు.

ప్రజలు కూడా వ్యక్తులు చెప్పుకునే పేర్లను కాకుండా వారి రాజకీయ ప్రయాణాన్ని, ప్రజా సమస్యలపై వారి వైఖరిని, వారి నిబద్ధతను పరిశీలించాలని దేవేందర్ సూచించారు.

పదవి కోసం ప్రజలను ఆశ్రయించేవాడు కాదు.. ప్రజల సమస్యల కోసం పదవిని సైతం పక్కన పెట్టి నిలబడేవాడే నిజమైన ఉ ద్యమకారుడు" అని రాధండి దేవేందర్ పేర్కొన్నారు.

## ఆప్తాలమిక్ అసిస్టెంట్లపై దాడులు, వేధింపులు ఆపాలి



నిర్మల్ : సెప్టెంబర్ 28 : విజన్ ఆంధ్ర : ఆప్తాలమిక్ అసిస్టెంట్లు ప్రజలకు ప్రాథమిక కంటి సంరక్షణ సేవలు అందిస్తూ, అవసరమైన రోగులను కంటి వైద్యుల వద్దకు రిఫర్ చేస్తూ సేవలందిస్తున్నారని ఆప్తోమెట్రిస్ట్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు. అయితే తమపై అనవసరమైన దాడులు, వేధింపులు, అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు తమ వృత్తిపరమైన గౌరవానికే కాకుండా ప్రజలకు అందుతున్న కంటి వైద్య సేవలకు కూడా ఇబ్బంది కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యపై యూనియన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. తాము ఎవరినీ వ్యతిరేకించడం లేదని, అన్ని వర్గాలను గౌరవిస్తూ నిబంధనల ప్రకారం వృత్తిపరమైన బాధ్యతలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. చెరుకు రాజ్యం, ఆప్తాలమిక్ జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో పలువురు ఆప్తాలమిక్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మాతా శిశు సంరక్షణకు పెద్దపీట

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- రిమ్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రత్యేక వార్డులు
- అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాలి
- రిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, భద్రతా ప్రమాణాలను సమీక్షించిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఇటీవల నవజాత శిశువుల వార్డులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఆసుపత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు. మాతా శిశు మరణాలను తగ్గించడంతో పాటు, నవజాత శిశువులకు అత్యుత్తమ వైద్య సేవలు స్థానికంగానే అందేలా రిమ్స్‌లో ప్రత్యేక ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు.

చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులతో కలిసి రిమ్స్‌ను సందర్శించిన కలెక్టర్, క్రిటికల్ కేర్ వార్డు, పీడియాట్రిక్స్ విభాగం, మొదటి అంతస్తులోని ఐసీయూ వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. ఎయిమ్స్ వైద్యులతో కలిసి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, సిబ్బంది పనితీరు, అత్యవసర వైద్య సదుపాయాలను సమీక్షించారు.

రిమ్స్ పీడియాట్రిక్స్ విభాగంలో నవజాత శిశువుల కోసం ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. తల్లులు, చిన్నారుల సౌకర్యార్థం మదర్ బెడ్స్‌తో పాటు ప్రత్యేక బెడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఆక్సిజన్ లైనింగ్, బేబీ వార్మర్లు, సిపిఏపి సపోర్ట్, వెంటిలేటర్లు, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌క్యుబేటర్ వంటి అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

మొత్తం 34 బెడ్లను ఏర్పాటు చేయగా, 23 బెడ్లకు డైరెక్ట్ ఆక్సిజన్ సదుపాయం, 11 బెడ్లకు సిపిఏపి సపోర్ట్ అందుబాటులో ఉందన్నారు. మాతా శిశు వైద్య నిపుణులు, పీడియాట్రిషియన్లు, ప్రత్యేక శిక్షణ పొందిన స్టాఫ్ నర్సులు నిరంతరం అందుబాటులో ఉంటూ చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తారని తెలిపారు.

రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని భరోసా ఇచ్చారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్రంగా



పరిశీలించేందుకు ప్రత్యేక మల్టీ డిసిప్లినరీ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలోని భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించి, లోపాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న కొంతమంది చిన్నారులు కోలుకుని ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని, మరికొందరు వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఆరోగ్యంగా, నిలకడగా ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసరంగా మెరుగైన వైద్యం అవసరమైన చిన్నారులను సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ద్వారా హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. బుధవారం రాత్రి 15 మంది చిన్నారుల్లో ఏడుగురిని హైదరాబాద్‌కు సురక్షితంగా తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షిస్తున్నామని వివరించారు. మాతా శిశు సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రిమ్స్‌లో వైద్య సేవల నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

**బాధిత కుటుంబాలను పరామర్శించిన చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు.....**

రిమ్స్ అగ్ని ప్రమాద ఘటనపై రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యులు మరిపెల్లి చందన, ప్రేమలత అగర్వాల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వారు రిమ్స్‌ను సందర్శించి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రమాదంలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేతను వారు ప్రస్తావించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని మహిళా కమిషన్ నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. అగ్ని ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు మహిళా కమిషన్ తరఫున పూర్తి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీడబ్ల్యూఓ మిల్కా, బాలల సంరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్, వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులపై సందేహాలు.. విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన!

- ఏవీ మోడల్ స్కూల్‌పై సమగ్ర విచారణ జరిపించాలి: అకుల సతీష్
- గుర్తింపు లేకుంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు
- విద్యార్థుల టీసీలు, రికార్డులు, పదో తరగతి పరీక్షల నమోదుకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి
- మహిళా ఉపాధ్యాయురాలి అంశంపైనా విచారణ చేపట్టాలని డిమాండ్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): సూరారం పాండు బస్తీలో నిర్వహిస్తున్న ఏవీ మోడల్ స్కూల్ అనుమతులు, గుర్తింపు, నిర్వహణ వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేసినట్లు అకుల సతీష్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కావడంతో అధికారులు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలని కోరారు. ఫిర్యాదుపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అకుల సతీష్ తెలిపారు. ఫిర్యాదును జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించి, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు.

**అనుమతులు లేకుంటే చర్యలు**

పాఠశాలకు చెల్లుబాటయ్యే ప్రభుత్వ అనుమతి, గుర్తింపు ఉన్నాయా? సంబంధిత విద్యాశాఖ నిబంధనలను పాటిస్తున్నారా? అనే అంశాలపై సమగ్రంగా విచారణ జరిపించాలని అకుల సతీష్ కోరారు. విచారణలో పాఠశాల నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు తేలితే, నిబంధనల ప్రకారం పాఠశాలపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అయితే, పాఠశాలపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత విద్యాశాఖ అధికారులు అధికారికంగా తనిఖీ చేసి, అనుమతులు, గుర్తింపు, రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు.

**విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా చూడాలి**

పాఠశాల అనుమతుల విషయంలో ఏవైనా లోపాలు ఉన్నట్లు తేలితే, అందులో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందుల్లో పడకుండా విద్యాశాఖ ముందస్తు చర్యలు తీసుకోవాలని అకుల సతీష్ కోరారు. అవసరమైతే విద్యార్థులను సమీపంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చేర్పించి, వారి విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థులకు బదిలీ ధ్రువపత్రాలు, విద్యా రికార్డులు, పాఠశాల విద్యాశాఖ రిజిస్ట్రేషన్, పదో తరగతి పరీక్షల నమోదుకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

**మహిళా ఉపాధ్యాయురాలి అంశంపైనా విచారణ**

పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలితో అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు, ఆమె బంధువులపై దాడి జరిగినట్లు వచ్చిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరిపించాలని అకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సూరారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. మహిళా ఉపాధ్యాయురాలికి సంబంధించిన ఆరోపణలపై కూడా సంబంధిత అధికారులు వాస్తవాలను నిర్ధారించి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులకు మరోసారి ఫిర్యాదు చేయడంతో పాటు తెలంగాణ మహిళా కమిషన్‌ను ఆశ్రయించి చర్యలు కోరనున్నట్లు అకుల సతీష్ తెలిపారు.

**పాఠశాల గుర్తింపును నిర్ధారించుకున్నాకే చేర్పించాలి**

పిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు ఆ విద్యాసంస్థకు ప్రభుత్వ గుర్తింపు, చెల్లుబాటయ్యే అనుమతులు, సంబంధిత విద్యాశాఖ రిజిస్ట్రేషన్ ఉన్నాయా లేదా తల్లిదండ్రులు నిర్ధారించుకోవాలని అకుల సతీష్ సూచించారు. యాజమాన్యం ఇచ్చే హామీలపైనే ఆధారపడకుండా, సంబంధిత విద్యాశాఖ అధికారుల ద్వారా పాఠశాల గుర్తింపు వివరాలను తెలుసుకున్న తర్వాతే పిల్లలకు ప్రవేశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ వ్యవహారంలో అధికారులు జాప్యం చేయకుండా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జైశంకర్ గౌడ్, కంది శ్రీరాములు, జి. శ్రీనివాస్, అంగడి మల్లేష్, యాదగిరి యాదవ్, వనమాల, నాగరాజ్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట!

- ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరిగాయంటూ నిరసన.. భారీ ర్యాలీ
- ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని డిమాండ్
- వైఎస్సార్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తూ మేడ్చల్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనలతో చేపట్టిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నాయకత్వం వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల రక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం నినాదాలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, ఓటర్ల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, జాబితా సవరణ ప్రక్రియపై ప్రజల్లో పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ కమిటీ సభ్యులు ముత్యం రెడ్డి, మేకల ఎల్లయ్య, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, రషీద్ బేగ్, క్రిష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, డివిజన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, అర్కల విజయ్ గౌడ్, వారగాని వాసు, జలీల్ ఖాన్, రాజు చారి, చందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అష్టావధాన బంధువు పురస్కారం సందర్భంగా ఆత్మీయ సన్మానం



ముధోల్ : సెప్టెంబర్ 28 : విజన్ ఆంధ్ర : అష్టావధాన బంధువు పురస్కారం సందర్భంగా ముధోల్‌లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న పీసరా శ్రీనివాస్(కవి రచయిత రిపోర్టర్ ).

వారిని సహకార సంఘం ప్రతినిధులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. వారి సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏ. సాయిరాం, సీఈఓ భూమయ్య, సూపర్‌వైజర్ మహేష్, సిబ్బంది ఎల్. భూషణ్, రవి, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ కార్యక్రమాన్ని ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు.

# భగత్‌సింగ్ ఆశయ బాటలో యువత పయనించాలి

## - జయంతి, వర్ధంతులను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 29 విజన్ ఆంధ్ర : విప్లవ సింహం భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి, ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసులేటి వెంకటేష్ పిలుపునిచ్చారు.

బెల్లంపల్లి పట్టణంలోని రామా టాకీస్ సెంటర్‌లో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి సోమవారం వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ చిన్న వయసులోనే ప్రాణాలను త్యాగం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆయన త్యాగం స్వాతంత్ర్య పోరాటంలో యువతలో చైతన్యాన్ని రగిలించిందన్నారు.



దేశంలో పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, వ్యవసాయ కూలీల ఇబ్బందులు వంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా యువత సామాజిక సమస్యలపై చైతన్యంతో ముందుకు సాగాలని అన్నారు.

భగత్‌సింగ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా భగత్‌సింగ్ భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, తోగరి రాహుల్, సంజయ్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ స్థలానికి రక్షణేదీ?

- సాయి లక్ష్మి లేఅవుట్‌లో నిర్మాణ పనులు నిలిపివేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు
- ప్రజా వినియోగానికి కేటాయించిన స్థలంలో జేసీబీలతో తవ్వకాలు చేస్తున్నారంటూ ఆరోపణ
- సర్వే, పంచనామాతో హద్దులు నిర్ధారించి స్థలాన్ని పరిరక్షించాలని జేఏసీ డిమాండ్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): ప్రజల వినియోగం కోసం కేటాయించిన పార్క్/బహిరంగ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ సాయి లక్ష్మి లేఅవుట్ జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సుమారు 1,800 నుంచి 2,000 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఈ స్థలం ప్రస్తుతం వివాదానికి కేంద్రంగా మారిందని, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని వారు కోరారు.

ప్రభుత్వ రికార్డుల ప్రకారం.. లేఅవుట్ రికార్డులు, 1995 మే 3న జారీ చేసిన జీవో నంబరు 1076తో పాటు ఇతర సంబంధిత ప్రభుత్వ పత్రాలను పరిశీలిస్తే సదరు స్థలం ప్రజా వినియోగానికి కేటాయించినట్లు తెలుస్తోందని జేఏసీ నాయకులు ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రహరీ గోడ నిర్మించి, స్థలాన్ని పార్కుగా ప్రజల వినియోగంలోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. జేసీబీలతో తవ్వకాలు.. ప్రస్తుతం కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని జేఏసీ నాయకులు ఆరోపించారు. జేసీబీలతో మట్టి తవ్వకాలు చేపట్టి నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఈ స్థలానికి సంబంధించి హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ అనుమతుల అంశం కూడా ఉన్నందున, అన్ని రికార్డులను సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను తేల్చాలని కోరారు. అధికారుల పరిశీలనకు డిమాండ్.. స్థలాన్ని అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే, పంచనామా నిర్వహించాలని జేఏసీ నాయకులు కోరారు. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా హద్దులను నిర్ధారించి, ప్రజా వినియోగానికి కేటాయించిన స్థలాన్ని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా అనుమతులు జారీ అయి ఉంటే వాటిని పునఃసమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పోరాటం కొనసాగిస్తాం.. "ప్రజల కోసం కేటాయించిన పార్క్ స్థలాన్ని కాపాడే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని జేఏసీ నాయకులు ఆకుల సతీష్, బిక్షపతి గోపాల్ నాయక్, ఎల్ల స్వామి తెలిపారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రూ.45 లక్షలతో బాచుపల్లి 2బీహెచ్‌కేలో కమ్యూనిటీ హాల్!



- నిర్మాణ పనులకు సన్నాహాలు.. స్థలాన్ని పరిశీలించిన కొలన్ హన్మంత్‌రెడ్డి
- పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి.. నిర్వాహకులతో చర్చ
- త్వరలోనే పనులు ప్రారంభం.. స్థానికుల అవసరాలకు అందుబాటులోకి హాల్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): బాచుపల్లి 2బీహెచ్‌కే పరిధిలో రూ.45 లక్షల నిధులతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే నిర్మాణానికి శంకుస్థాపన పూర్తికాగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి సోమవారం నిర్మాణ స్థలాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ఆయన.. త్వరలో పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత నిర్వాహకులతో చర్చించారు. నిర్మాణ పనులు నిర్ణీత ప్రమాణాల మేరకు, నాణ్యతతో చేపట్టాలని సూచించారు. స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని హాల్ నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వస్తే బాచుపల్లి 2బీహెచ్‌కే పరిధిలోని ప్రజలకు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు, ఇతర ప్రజావసరాలకు ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండారి లేఅవుట్ అధ్యక్షుడు వారాగాని వాసు, సొసైటీ అధ్యక్షుడు బాలబ్రహ్మాచారి, నందకుమార్, మల్లేష్, నర్సింహాగౌడ్, నీలకంఠం, ఉమర్, సంధ్య, వికాస్, రాజు, హేమంత్, ముజాహిద్, బాలకృష్ణ, శ్రీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బోసి కర్ర వినాయకుని హుండీ లెక్కింపులో రూ.1,75,905



తానూర్ : సెప్టెంబర్ 28 : (విజన్ ఆంధ్ర ) : మండలం లోని బోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుని హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హుండీ లెక్కింపులో మొత్తం రూ.1,75,905 నగదు ఆదాయం వచ్చినట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే వెండి, బంగారు కానుకలు కూడా వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ కమిటీ అధ్యక్షుడు ఉత్తం బాలేరావు, వీడీసీ అధ్యక్షుడు ఆర్. బాలాజీ, ఉప సర్పంచ్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ శివకుమార్, మాజీ ఎంపీటీసీ శంకర్, బాయ్ నాగేష్, మామూళ్ల గంగాధర్, పసుల ప్రసాద్, గొల్ల ప్రసాద్, నీలపు నరసయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వీడీసీ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి -డా. మౌనిక



కాటారం డివిజన్ ప్రతినిధి, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): "నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్ 2026" కార్యక్రమంలో భాగంగా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ట్రైబల్ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డా. మౌనిక మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత ఆరోగ్యం, విద్యాభ్యాసం, మానసిక స్థితి, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. చెడు స్నేహాలు, ప్రలోభాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ కారణంగా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గడం, ప్రవర్తనలో మార్పులు, మానసిక సమస్యలు, వ్యసనం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుని క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. "డ్రగ్స్‌కు నో.. జీవితానికి యెస్" అనే సందేశాన్ని పాటిస్తూ సమాజంలోనూ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ బండి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ప్రీతి, ఆశ కార్యకర్త స్వరూప రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వే రిపోర్టుకు మూడు నెలల జాప్యం!

- జాయింట్ సర్వే, డీమార్కేషన్ పూర్తయినా నివేదికకు నోచుకోని వైనం
- ప్రభుత్వ భూమి పరిరక్షణపై కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు
- వెంటనే నివేదిక జారీ చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశం



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే రిపోర్టు జారీ చేయడంలో జాప్యంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందింది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మ--దుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 100లో ప్రభుత్వ భూమికి సంబంధించి జాయింట్ సర్వే, డీమార్కేషన్ పూర్తయి మూడు నెలలు గడిచినా పూర్తి స్థాయి సర్వే రిపోర్టు జారీ కాలేదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.

**జూన్ 18న సర్వే.. నివేదిక కోసం ఎదురుచూపులు:**

2026 జూన్ 18న సంబంధిత అధికారులు జాయింట్ సర్వే, డీమార్కేషన్ నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు సర్వే రిపోర్టు అందించలేదని తెలిపారు. నివేదిక జారీలో జరుగుతున్న జాప్యంతో ప్రభుత్వ భూమి పరిరక్షణకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రిపోర్టు జారీ ఆలస్యం వల్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించే వారికి పరోక్షంగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**కలెక్టర్‌కు ఫిర్యాదు.. అధికారులకు ఆదేశాలు:**

ఈ అంశంపై సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు అందజేశారు. సమస్యను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత సర్వే, భూ రికార్డుల శాఖ అధికారులకు సర్వే రిపోర్టును ఫిర్యాదుదారునికి జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆక్రమణలు తేలితే చర్యలు తీసుకోవాలి:**

సర్వే రిపోర్టులో ప్రభుత్వ భూమిపై ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నల్ల జైశంకర్ గౌడ్, కంది శ్రీరాములు, అంగడి మల్లేష్, మారి గణేష్, నాగరాజ్, అనిల్, యాదగిరి, జి. శ్రీనివాస్, వనమాల, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ సోదాలపై స్పష్టత ఎప్పుడు?

- రెండేళ్లు గడిచినా దర్యాప్తు పురోగతిపై వివరాలేవీ లేవంటున్న బీఆర్ఎస్
- స్వాధీనం చేసుకున్న నగదు, పత్రాలు, డిజిటల్ పరికరాల వివరాలు వెల్లడించాలని డిమాండ్
- 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలంటూ బషీర్‌బాగ్ ఈడీ కార్యాలయంలో వినతిపత్రం




కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసాలు, కార్యాలయాలతో పాటు సంబంధిత ప్రాంతాల్లో 2024 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో జరిగిన ఈడీ సోదాల అనంతరం దర్యాప్తు ఏ దశలో ఉందో వెల్లడించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు అధికారులకు వినతిపత్రం అందించారు. తాజా ఘటనలో పోలీసులు తొలుత వారిని కార్యాలయంలోకి అనుమతించకపోవడంతో బయట నిరసన చేపట్టగా.. అనంతరం ప్రతినిధి బృందానికి అధికారులను కలిసే అవకాశం లభించింది. డిప్యూటీ డైరెక్టర్ స్వాతిని కలిసి వినతిపత్రం అందజేశారు.

రెండేళ్లుగా దర్యాప్తు ఏ దశలో..?:

2024 సెప్టెంబర్‌లో జరిగిన సోదాలకు రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దర్యాప్తు పురోగతిపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ కోరింది. సోదాల సమయంలో నగదు, పత్రాలు, డిజిటల్ పరికరాలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమాచారాన్ని పరిశీలించి ఉంటే.. వాటిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను వెల్లడించాలని కోరింది. సుమారు 16 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.

కేసులు.. తదుపరి చర్యలపై ప్రశ్నలు:

నరసాపూర్--కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, వాటింగపల్లి ఎఫ్ఐఆర్, కొత్వాల్‌గూడ--మనసా హిల్స్‌కు సంబంధించిన అంశాల్లో దర్యాప్తు పురోగతిపై కూడా వివరాలు ఇవ్వాలని బీఆర్ఎస్ తన వినతిపత్రంలో కోరింది. సంబంధిత వ్యక్తులకు నోటీసులు లేదా సమన్లు జారీ చేశారా? ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారా? సీజ్ చేసిన ఆస్తులు, ఇతర వస్తువుల ప్రస్తుత పరిస్థితి ఏమిటి? వంటి ప్రశ్నలను లేవనెత్తింది.

15 రోజుల్లో సమాధానం ఇవ్వాలి:

2024 సోదలకు సంబంధించిన ఈసీఐఆర్ లేదా కేసు వివరాలు, స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు, తదుపరి చర్యలు, దర్యాప్తు ప్రస్తుత స్థితి తదితర అంశాలపై 15 రోజుల్లోగా స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఈడీని కోరింది. దర్యాప్తు కొనసాగుతున్నట్లయితే తదుపరి చర్యలకు సంబంధించిన కాలపరిమితిని కూడా వెల్లడించాలని విజ్ఞప్తి చేసింది. ఈడీ దర్యాప్తు సంస్థగా తన అధికారిక ప్రక్రియకు అనుగుణంగా స్పందించాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, కే. సంజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేత తలసాని సాయి కిరణ్ యాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

లింగాపూర్ సెప్టెంబర్ 28(విజన్ ఆంధ్ర )లింగాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ ప్రశాంత్, తా/శీ రాథోడ్ రామారావు, వయస్సు 26 వృత్తి వ్యవసాయం, తన పొలంలో మందు కొట్టడానికి నీళ్ల కోసం బావి వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు బావిలో జారిపడి మృతి చెందాడు వెంటనే లింగాపూర్ ఎస్ఐ సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకోని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు లింగాపూర్ ఎస్సై సురేష్ పేర్కొన్నారు.



## ప్రపంచ రేబిస్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు

అచ్చంపేట సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : ప్రపంచ రేబిస్ దినోత్సవ సందర్భంగా కళాశాలలు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు అచ్చంపేట మండలం తో పాటు మండల కేంద్రమైన బల్మూర్ లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాల కళాశాలలో విద్యార్థినిలకు ఆరోగ్యపరమైన అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థులకు తగిన సూచన సలహాలు కల్పించారు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విష్ణు మాట్లాడుతూ నవషాయక్త యువ కార్యక్రమంలో భాగంగా మారక ద్రవ్యాలు మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత ఆరోగ్యకరమైన జీవనశైలి యువత భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు అదేవిధంగా ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా కుక్కలు ఇతర జంతువులు కరిచినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు గాయాన్ని వెంటనే సబ్బు మరియు నీటితో శుభ్రంగా కడగడం ఆలస్యం చేయకుండా వైద్య కేంద్రాన్ని సంప్రదించాలని



అవసరమైన ప్రవీణ్ వ్యాక్సిన్ మరియు ఇతర శిక్షలు పొందడం గురించి డాక్టర్ వివరించారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ లలిత ఫార్మాసిస్టు శ్రీనివాసులు పిహెచ్ఎన్ శాంతా సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ శ్రీశైలం గంగయ్య నాయక్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పసిపాపకు అండగా రూ.82,200 ఆర్థిక సహాయం

### –తల్లి మృతితో అనాథగా మారిన చిన్నారికి మానవత్వంతో చేయూత

గాదిగూడ,అక్టోబర్ 28(విజన్ ఆంధ్ర ): తల్లి మృతితో పసిప్రాయంలోనే అనాథగా మారిన చిన్నారికి గిరిజన పంచాయతీ పెద్దలు, అభిమన్యు గ్రూప్ సభ్యులు మానవత్వంతో అండగా నిలిచారు. ఆత్రం కవిత జంగు అనే బాలింత రిమ్స్‌లో మూర్చ వ్యాధికి చికిత్స పొందుతూ పసిపాపకు జన్మనిచ్చి మృతి చెందారు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న అభిమన్యు గ్రూప్ సభ్యులు సహాయదాతలను సంప్రదించారు. ఈ నేపథ్యంలో గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ పెద్దలు జుగ్నక్ భీంరావ్ సర్మేడి (గాదిగూడ), మందాడి దౌలాత్రావు సర్మేడి (ఝరి) తదితరుల ఆధ్వర్యంలో మొత్తం రూ.82,200 ఆర్థిక సహాయాన్ని అందించారు. పాపకు 'రక్షణ'గా నామకరణం చేసి, ఆమె భవిష్యత్తుకు భరోసా కల్పించేలా సహాయాన్ని వినియోగించారు.

ఇలా సద్వినియోగం

పాప పేరుతో రూ.45,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. కుటుంబానికి జీవనాధారంగా రూ.27,000 విలువైన ఆవు, లేగదూడను అందించారు. వైద్య అవసరాల కోసం రూ.5,000 జమ చేయగా, కుటుంబ సభ్యులకు రూ.5,200 నగదును అందజేశారు. మొత్తం రూ.82,200ను పారదర్శకంగా వినియోగించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న కుటుంబానికి మానవతా



దృక్పథంతో సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ అభిమన్యు గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సహాయ కార్యక్రమానికి అండగా నిలిచిన ఎంఎన్ఆర్ (వీసీ=) టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "సహాయదాతలే దైవసమానులు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే ప్రతి చేయి అభినందనీయం. పాప భవిష్యత్తుకు ఈ సహాయం భరోసాగా నిలవాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.

"ప్రతి రూపాయికీ లెక్క. ఇదే నమ్మకం, భరోసా, బాధ్యత" అని అభిమన్యు గ్రూప్ ప్రతినిధులు పేర్కొన్నారు.కార్యక్రమంలో సార్మేడి లు జుంగ్నక్ భీంరావ్, మండాడి దౌలత రావ్,కొడప జాకు గితేదార్, మెస్రం శేఖర్, మెస్రం లింగు,జుంగ్నక్ తుకారాం,మాడావి భారత్ భూషన్,పెందోర్ సంతోష్, పెందోర్ మధు,కోరెంగా శంబు,మరప గంగారాం,గ్రామస్తులు పాల్గొన్నారు.

"అభిమన్యు వాటషాప్ గ్రూప్ కు హ్యాండ్ సం "

– మెస్రం అనుసయబాయి లోకారి కె 12 మంది సంతానం

అభిమన్యు వాటషాప్ గ్రూపు సభ్యులు ఎన్నో పేద కుటుంబాలకు అమ్మాల ఆదర్శంగా నిలవడం నా కల్లారా చేశాను.ఇలాంటి మంచి సేవలు అందిస్తున్న గ్రూప్ సభ్యులకు పాదాభివందనాలు ఇప్పుడు మెరుగైన వైద్యా సేవలు ఉన్నా ఆదివాసీ గర్భణి మహిళలు రక్తహీనాలతో మర్షిస్తున్నారు. అప్పటి తిండి కు ఇప్పటి తిండి తేడా ఉంది? నేను 12 మంది సంతానం అయినప్పటికి ఎలాంటి వైద్య సేవలు అందలేదు.జొన్న రొట్టెలు జొన్న గట్కా అడవిలో దొరికే మాటీలు ఇప్పువ్వులను ఆహారంగా తీసుకున్నాను. ఇప్పుడు రూచి కు మాత్రమే కల్తీ ఆహారాలు గుట్కాలకు పాల్పడి తమ జీవితాలను కోల్పోతున్నారు.దయచేసి గర్భనీ మహిళలు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మీ జీవితాలను కాపాడుకోవాలని కోరారు.

# సర్దార్‌జీ బస్తీ నుంచి మహాదేవ్‌పూర్‌కు సీసీ రోడ్డు!



## సబ్ కలెక్టర్ కొయ్యడ ప్రణయ్ కుమార్‌ను సత్కరించిన బీఆర్ఎస్‌వీ నాయకులు

ఉట్నూర్ ఐటీడీఏ, సెప్టెంబర్ 28, విజన్ ఆంధ్ర :ఉట్నూర్ సబ్ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొయ్యడ ప్రణయ్ కుమార్‌ను బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, వార్డు సభ్యులు అజ్మీరా జయచంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కొయ్యడ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ఉట్నూర్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖకు అన్ని వర్గాల నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబా శ్యామ్ టైగర్, దూట మహేందర్, కమెరి రాజు, బొద్దు నరేష్, పవర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

● రూ.1.80 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
● మెరుగైన రవాణా సౌకర్యమే లక్ష్యం.. మౌలిక వసతులకు ప్రాధాన్యం
● దశలవారీగా నియోజకవర్గ అభివృద్ధి పనులు
చేపడతాం: కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు మరో ముందడుగు పడింది. సర్దార్‌జీ బస్తీ గణేష్ ఆలయం నుంచి మహాదేవ్‌పూర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 1.80 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణంతో సర్దార్‌జీ బస్తీ, మహాదేవ్‌పూర్ పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వాహనదారులు, స్థానికులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రాంతీయ అనుసంధానం మెరుగుపడనుంది. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

– ప్రజల అవసరాలే ప్రాధాన్యం

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో మౌలిక వసతుల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రహదారులు, డ్రైనేజీ తదితర సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు కొనసాగుతాయని చెప్పారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగిస్తూ దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, డీసీసీ కార్యదర్శి గణేష్, లాయక్, జిల్లా మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి షఫీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండీ నయీమ్, గంట శివరెడ్డి పాల్గొన్నారు. మహాదేవ్‌పూర్ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు కె. వెంకట్ రెడ్డి, డి. జగదేశ్వర్ రెడ్డి, ఎం. రంగారావు, డి. ప్రసాద్ బాబు, పి. రాంచంద్రారెడ్డి, ఆర్. ప్రవీణ్ కుమార్, ఇ. ప్రభాకర్ రెడ్డి, పి. వెంకట్ రెడ్డి, బి. నరేంద్ర రెడ్డి, పి. రామకృష్ణారెడ్డి, ఎస్. యాదగిరి, డి. మహేశ్వర్ రెడ్డి, కె. నవీన్‌రావు, డి. మల్లారెడ్డి, టి. రంజిత్, ఎ. మల్లారెడ్డి, జి. దేవేందర్ రెడ్డి, వి. వెంకట్ రెడ్డి, జె. మధుసూదన్ రెడ్డి, ఎం. శ్రీనివాస రెడ్డి, పి. శ్రీనివాసరావు, ఎ. దిలీప్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## నాసిరకం పనులతో సీసీ రోడ్డు నిర్మాణం!

ఇవ్వాల్సి ఉండగా, సంబంధిత కాంట్రాక్టర్ నిబంధనలను పట్టించుకోకుండా పనులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి మరోవైపు పనులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? లేక కాంట్రాక్టర్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం కేటాయించే ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన చోర్ పల్లి సీసీ రోడ్డు నిర్మాణ పనులపై సమగ్ర నాణ్యతా తనిఖీ, సాంకేతిక పరిశీలనతో పాటు ప్రత్యేక ఆడిట్ నిర్వహించి, నిధుల వినియోగం, పనుల నాణ్యత, బిల్లుల చెల్లింపులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి ఉద్దేశించిన నిధులు దుర్వినియోగం కాకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ పనుల నాణ్యతపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి, ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తాం.. నిరూపించకపోతే చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయాలి

బెల్లంపల్లి సెప్టెంబర్ 28 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఖండించారు. సోమవారం బెల్లంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు సల్ల కృష్ణవేణి, తాండ్ర స్రవంతి మాట్లాడారు.

కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి మాట్లాడుతూ.. తనపై రూ.10 లక్షలు తీసుకున్నట్లు చైర్‌పర్సన్ చేసిన ఆరోపణలను నిరూపించాలని డిమాండ్ చేశారు. ఆరోపణలను నిరూపిస్తే తాను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే చైర్‌పర్సన్ దావ స్వాతి తన పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. తన వార్డుకు చెందిన ఆర్పీ విషయంలో కావాలనే కక్ష సాధింపు జరుగుతోందని ఆరోపించారు. తన వద్ద అన్ని అంశాలకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే పరువునష్టం కేసు వేస్తామని తెలిపారు.

ఆర్పీకి నోటీసు ఇచ్చే విషయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లెటర్‌ప్యాడ్‌పై రాసి ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారని కృష్ణవేణి పేర్కొన్నారు. ఈ విషయంపై తాను స్పందించానని చెప్పారు. ఆర్పీలకు సంబంధించిన అంశాల్లో మరికొందరు కూడా రెండు పనులు చేస్తున్నారని, తన వార్డు ఆర్పీపైనే ఎందుకు చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు.

కౌన్సిలర్ తాండ్ర స్రవంతి మాట్లాడుతూ.. తమను చైర్‌పర్సన్ 'జస్ట్ కౌన్సిలర్లు' అని సంబోధించడం బాధాకరమన్నారు. చైర్‌పర్సన్ కూడా తొలుత కౌన్సిలర్‌గానే ఎన్నికై, కౌన్సిలర్ల మద్దతుతోనే చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. కౌన్సిలర్లను తమ పార్టీలోకి తీసుకోబోమని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. బీఆర్ఎస్‌లో సాధారణ కార్యకర్తల నుంచి ప్రతి ఒక్కరికీ స్వాగతం ఉంటుందని తెలిపారు.

రూ.10 లక్షల వ్యవహారంలో తనకు రూ.5 లక్షలు వచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని, నిరూపించలేకపోతే చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయడానికి దావ స్వాతి సిద్ధంగా ఉన్నారా అని స్రవంతి ప్రశ్నించారు.

బెల్లంపల్లి ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు ప్రజల తరపున నిలబడతారని వారు స్పష్టం చేశారు.

# ఎం ఆర్ లినాక్ తో రేడియేషన్ చికిత్సలో సరికొత్త విప్లవం: డాక్టర్ మణిదీప్ రెడ్డి




మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 28: (విజన్ ఆంధ్ర) రేడియేషన్ చికిత్సా రంగంలో ఎం ఆర్ లినాక్ సాంకేతికత సరికొత్త యుగానికి నాంది పలికిందని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ మణిదీప్ రెడ్డి (ఎంబిబిఎస్ ఎండి) పేర్కొన్నారు. సాధారణంగా రేడియేషన్ థెరపీ తీసుకునే రోగులలో సైడ్ ఎఫెక్ట్స్, భవిష్యత్ ఇబ్బందుల పై అనేక భయాలు, సందేహాలు ఉంటాయని, అలాంటి భయాలను తొలగించి అత్యంత కచ్చితమైన, సురక్షితమైన చికిత్స అందించేందుకు ఎం ఆర్ లి నాక్ సాంకేతికత ను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వివరించారు.

సాంకేతికత ప్రత్యేకతలు:

రెండు పరిజ్ఞానాల కలయిక:

ఎం ఆర్ నెలకు అనేది ప్రపంచంలోనే అత్యాధునిక రేడియేషన్ యంత్రాలలో ఒకటి. ఇందులో ఎమ్మారై స్కాన్ మరియు లీనియర్ యాక్సిలరేటర్ (లినాక్) ఒకే యంత్రంలో కలిసి పనిచేస్తాయి.

ఖచ్చితమైన ట్యూమర్ గుర్తింపు:

చికిత్స ప్రారంభించే ముందు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా ఎమ్మారై స్కాన్ జరుగుతుంది. తద్వారా ట్యూమర్ యొక్క తాజా ఆకారం, పరిమాణం, స్థానాన్ని బట్టి కేవలం కణితి ఉన్న భాగానికి కే రేడియేషన్ అందుతుంది.

కనిష్ట సైడ్ ఎఫెక్ట్స్:

పక్కనే ఉండే ఆరోగ్యకరమైన అవయవాలపై రేడియేషన్ ప్రభావం పడకుండా కాపాడటంతో పాటు, సాధారణ రేడియేషన్ లో వచ్చే తలనొప్పి, స్కిన్ ఇరిటేషన్, వికారం, బలహీనత వంటి దుష్ప్రభావాలను చాలావరకు నివారించవచ్చు.

వివిధ క్యాన్సర్లకు విస్తృత ప్రయోజనం:

ప్రోస్టేట్, రెక్టల్, గర్భాశయ (యూటరస్, సర్విక్స్), బ్లాడర్, లంగ్, పాంక్రియాస్, బ్రెయిన్ ట్యూమర్ల వంటి సంక్లిష్ట క్యాన్సర్లలో ఇది అత్యుత్తమ ఫలితాలనిస్తోంది. ముఖ్యంగా బ్రెయిన్ ట్యూమర్లలో మిల్లీమీటర్ స్థాయిలో కచ్చితత్వంతో చికిత్స అందించవచ్చని తెలిపారు.

తక్కువ సమయంలో సత్వర ఉపశమనం:

ఎం ఆర్ లినాక్ తో చికిత్సా సమయం చాలా తక్కువ. కొన్ని సందర్భాల్లో కేవలం ఐదు రోజుల్లోనే పూర్తి చికిత్స ముగుస్తుందని, ఇది రోగులకు మానసికంగా, శారీరకంగా గొప్ప ఉపశమనాన్ని ఇస్తుందని వివరించారు.

దేశంలోనే తొలిసారిగా యశోదలో అందుబాటు:

ప్రపంచవ్యాప్తంగా అరుదుగా లభించే ఈ అధునాతన సాంకేతికతను రెండేళ్ల క్రితమే దేశంలో తొలిసారిగా యశోద హాస్పిటల్స్ -- హైటెక్ సిటీ ప్రవేశపెట్టిందని డాక్టర్ మణిదీప్ రెడ్డి తెలిపారు. స్వదేశీ, విదేశీ రోగులకు అత్యధిక భద్రత, అత్యల్ప సైడ్ ఎఫెక్ట్స్‌తో నాణ్యమైన క్యాన్సర్ చికిత్స అందించడంలో ఇది విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిందని ఆయన స్పష్టం చేశారు.,

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



సారంగాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): సారంగాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం పర్యటించారు. మండలంలోని దుప్య తండా, స్వర్ణ, సారంగాపూర్, చించోలి (బి) గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ?ఈ పర్యటనలో భాగంగా మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి మాధవరావు, పీఏసీఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్‌రామ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సర్పంచులు కూనేరు భూమన్న, సాయన్న, కైలాష్, గవాస్కర్, గోపాల్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కన్నపేగు రోదన... కంటిపాప జ్ఞాపకార్థం కూతురికి గుడి కట్టిన తండ్రి!

కూతురు విగ్రహానికి నిత్యం పూజలతో కన్న ప్రేమ పారవశ్యం

కొల్లాపూర్ సెప్టెంబర్ 28:(విజన్ ఆంధ్ర) : కన్నకూతురు దూరమైందనే నిజాన్ని ఆ తండ్రి మనసు జీర్ణించుకోలేకపోతోంది. ఎంతమంది పిల్లలున్నా, మొదట పుట్టిన బిడ్డ పంచిన అనురాగం, ఆ పాపతో ఉన్న బంధం ఆ తండ్రిని క్షణం క్షణం కుమిలిపోయేలా చేస్తోంది. కూతురిపై ఉన్న అమితమైన ప్రేమతో, ఆమె రూపం ఎప్పటికీ తమ కళ్లెదుటే ఉండాలని భావించి ఏకంగా గుడినే నిర్మించాడు ఓ కన్నతండ్రి.

**వైద్యుల నిర్లక్ష్యంతో అనారోగ్యం**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం చుక్కాయిపల్లి గ్రామానికి చెందిన రమేష్, అచ్చంపేటలో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రమేష్‌కు 2009లో వరలక్ష్మితో వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం కాగా, మొదటి సంతానంగా 'గీతిక' 2011 జులై 17న జన్మించింది. అయితే, కాన్పు సమయంలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గీతిక మెదడు తీవ్రంగా దెబ్బతింది (బ్రెయిన్ డ్యామేజ్). మొదటి బిడ్డ కావడంతో గీతిక అంటే ఆ దంపతులకు ప్రాణం. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ, అప్పులు చేసి, రకరకాల వైద్యాలు చేయిస్తూ పాపను కాపాడుకోవడానికి ఎంతో పోరాడారు. కానీ, విధి ఆ కుటుంబంపై పగబట్టింది. 14 ఏళ్ల వయసులో, 2024 అక్టోబర్ 21న గీతిక కన్నుమూసింది.

**కూతురుకి గుడి కట్టి.. నిత్య పూజలు**

కూతురి మరణాన్ని తట్టుకోలేక రమేష్ దంపతులు రోజూ ఆమె ఫోటో చూస్తూ కుమిలిపోయేవారు. పాప జ్ఞాపకాలు తమతోనే ఉండాలనే తపనతో, తన సొంత చుక్కాయిపల్లి గ్రామంలోని స్థలంలో గీతిక జ్ఞాపకార్థంగా ఒక గుడిని నిర్మించి, ఆమె ప్రతిమను (విగ్రహాన్ని) ప్రతిష్టించాడు రమేష్. దేవతలను ఏ విధంగానైతే ఆరాధిస్తామో, అదే రీతిలో రోజూ కూతురి విగ్రహం ముందు దీపారాధన చేస్తూ, నిత్య పూజలు నిర్వహిస్తున్నారు.



?ప్రస్తుతం ఒక పాప, ఒక బాబు ఉన్నప్పటికీ.. గీతిక జ్ఞాపకాల నుంచి ఆ కుటుంబం బయటపడలేకపోతోంది. గీతిక పుట్టినరోజుతో పాటు ఆమె మరణించిన రోజున కూడా ఈ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, కన్నపేగు అనురాగానికి నిలువెత్తు రూపంగా నిలుస్తున్నారు తండ్రి రమేష్.

# ఎన్నికల కమిషన్ పై కాంగ్రెస్ కొత్త డ్రామా

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల జిల్లా బిజెపి కార్యాలయంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.

ప్రజలు ఎన్నికల్లో చావుదెబ్బ కొట్టిన ప్రతీసారీ కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగ వ్యవస్థల మీద ఏడవడం, నిందలు వేయడం ఒక రోత అలవాటుగా మారింది. నిన్నటిదాకా ఈవీఎంల మీద పడి ఏడ్చారు, ప్రజలు ఆ పిచ్చి మాటలను నమ్మకపోవడంతో ఇప్పుడు పచ్చ కామెర్ల రోగిలా ఎన్నికల కమిషన్ మీదికి కొత్త డ్రామా ఎత్తుకున్నారు.తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లలో అధికారం దక్కినప్పుడు ఇదే ఎన్నికల సంఘం పవిత్రమైందా, ప్రజలు బుద్ధి చెప్పి ఓడిస్తే మాత్రం ప్రజాస్వామ్యం ఖూనీ అయిపోయిందా, ఇంతకంటే సిగ్గుమాలిన ద్వంద్వ నీతి ఇంకెక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు

ఎన్నికల కమిషనర్ల మధ్య ఫైళ్ల మీద చర్చలు, అంతర్గత సూచనలు జరగడం స్వతంత్ర ప్రజాస్వామ్యానికి నిదర్శనం; దాన్ని పట్టుకుని సంస్థా చోరీ అని కాంగ్రెస్ అవాకులు చవాకులు పేలుతోంది, అదే ముగ్గురు అధికారులు ఏ మాటా మాట్లాడకుండా గుడ్డిగా సంతకాలు పెడితే రబ్బర్ స్టాంపులు అని గొంతు చించుకునేది మీరే కదా సెప్టెంబర్ 26 నాటి సమావేశంలో సీఈసీ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి ముగ్గురూ ఏకతాటిపై నిలబడి అన్ని నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకున్నారని ఈసీఐ అధికారిక ప్రెస్ నోట్ చెంప చెళ్లుమనిపించేలా తేల్చిచెప్పింది.క్యాబినెట్ సెక్రటరీకి రాసిన లేఖ ఈసీఐ పాలసీలకు గానీ, ఐటీ విభాగానికి గానీ సంబంధించినది కాదని, కేవలం డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారి పనితీరుకు సంబంధించిన సర్వీస్ వ్యవహారమని, డీఈసీ పర్యవేక్షణ ఎన్నడూ తొలగించలేదని ఈసీఐ పచ్చి నిజాలు బయటపెట్టింది.స్పెషల్




ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అనేది ఓట్ల దొంగతనం ఎంతమాత్రం కాదు; బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, నకిలీ ఓట్లు, చనిపోయిన వారి పేర్లని ఏరిపారేసి ఆర్టికల్ 324 ప్రకారం జాబితాను పవిత్రంగా ప్రక్షాళన చేసే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ.బోగస్ ఓట్లను, చొరబాటుదారులను ఓటర్ల జాబితా నుంచి తుడిచిపెట్టేస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఎందుకు అంత గుండెలు బాదుకునే బాధ, దేశ సమగ్రతను తాకట్టు పెట్టి ఆ అక్రమ ఓట్లతోనే మీ ఓటు బ్యాంకు రాజకీయాలు బతకాలా?ఆర్టికల్ 324 కింద చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను, ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు స్వయంగా క్షుణ్ణంగా పరిశీలించి సమర్థించిన తర్వాత కూడా, కోర్టులను లెక్కచేయకుండా అబద్ధాలు ప్రచారం చేయడం ముమ్మాటికీ న్యాయవ్యవస్థపై కాంగ్రెస్ చేస్తున్న దాడి.మీడియా మైకుల ముందు కూర్చుని గాలిలో పిట్టకథలు చెప్పడం కాదు, రాహుల్ గాంధీకి రవ్వంతైనా నిజాయితీ ఉంటే రూల్ 20(3)(డీ) ప్రకారం కోర్టులో ప్రమాణపూర్వక అఫిడవిట్ దాఖలు చేసి మాట్లాడే దమ్ముందా?మెషిన్-రీడబుల్ ఓటర్ లిస్టులు ఇవ్వాలంటూ కాంగ్రెస్ పాత డిమాండ్‌ను సుప్రీంకోర్టు 2019లోనే కొట్టిపారేసిన సంగతి తెలిసి కూడా, పదే పదే అదే అబద్ధాన్ని వల్లెవేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.మోదీ ప్రజాదరణను ఓర్వలేక ఉత్తర కొరియా, సద్దాం హుస్సేన్ అంటూ రాహుల్ గాంధీ విషం చిమ్ముతున్నారు; మరి యూపీలో 1989 నుంచి, బీహార్‌లో 1990 నుంచి, బెంగాల్‌లో 1977 నుంచి, గుజరాత్‌లో 1998 నుంచి కాంగ్రెస్‌ను ప్రజలు ఎందుకు బొందపెట్టారో ఆ యాంటీ-ఇన్‌కంబెన్సీ లెక్కలు చెప్పే ధైర్యం ఉందా?

గడిచిన పాతికేళ్లలో దేశవ్యాప్తంగా ఏ ఒక్క రాష్ట్రంలోనైనా వరుసగా రెండుసార్లు గెలిచిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందా, సొంత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దేశ ప్రధానిపైనా, ప్రజల తీర్పుపైనా నిందలు వేస్తారా అని ఆధారాలు లేకుండా భారతదేశ సర్వోన్నత రాజ్యాంగ సంస్థలను అంతర్జాతీయ వేదికలపై బద్నాం చేస్తూ, భారత ప్రజాస్వామ్య గౌరవాన్ని దిగజార్చే కుట్ర చేస్తున్న రాహుల్ గాంధీది ముమ్మాటికీ క్షమించరాని దేశద్రోహ వైఖరి అవలంబిస్తున్నారు నోటీసులు వచ్చిన పేదలు, సామాన్యులు ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన పనిలేకుండా, బీఎల్‌వోలే స్వయంగా ఇళ్ల గడపల వద్దకు వచ్చి డాక్యుమెంట్లు సేకరిస్తారని ఎన్నికల సంఘం అత్యంత సులువైన మార్గాన్ని ఇచ్చిందనీ నైట్ షెల్టర్లలో ఉండే నిరుపేదలు, కూలీలు, రోడ్లపై నివసించే నిరాశ్రయులకు ఒక్క ఓటు కూడా దూరం కాకూడదని జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు, హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

విచారణ అవసరమైతే ఆన్‌లైన్ ద్వారానే హాజరయ్యేలా, ఓటరు స్వయంగా రాలేకపోతే కుటుంబ సభ్యుల్లో ఒకరు హాజరయ్యేలా పూర్తి వెసులుబాటు కల్పించి సామాన్యులకు అండగా నిలిచారు. ఈసీఐ నెట్ సాఫ్ట్‌వేర్ పారదర్శకతను ప్రశ్నిస్తున్న వారికి చెంపపె...

## శివనామ స్మరణతో గురుదేవ ఆశ్రమంలో అఖండ శివనామ సప్తాహం..

భూపాలపల్లి రేగొండ, (సెప్టెంబర్ 28) విజన్ ఆంధ్ర రేగొండ ఉమ్మడి గోరికొత్తపల్లి మండలకేంద్రంలోని గురుదేవ ఆశ్రమంలో సహజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో జరుగుతున్న సప్తాహ కార్యక్రమం లో భాగంగా సోమవారం 3 వ రోజు. "శివాయ నమః ఓం "స్మరణతో భక్తుల జపం ఇట్టి నామం ఏడు రోజులపాటు అఖండంగా జరుగుతున్న కార్యక్రమం లో భాగంగా శ్రీశ్రీశ్రీ సహజానంద స్వామి మాట్లాడుతూ..
ముందు భగవంతుడికి శరణాగతి చెందు అంతటితో కోరికను ఆపివేయి. కర్తృత్వ భావమున్నంత సేపూ వాంఛ ఉంటూనే ఉంటుంది. అదే వ్యక్తినే భావం కూడా. ఇది పోతే, ఆత్మ నిర్మలంగా ప్రకాశిస్తున్నట్లు తెలుస్తుంది. కర్తృత్వ భావమే బంధం, కార్యం కాదు, నిశ్చలంగా ఉండి నేను భగవంతుడిని ఎరుక కలిగి ఉండు. ఇక్కడ నిశ్చలత్వమంటే పృథక్త్వం ఏమాత్రమూ లేని పరిపూర్ణశరణాగతి అని అర్థం నిశ్చలత ఉంటుంది. ఆందోళితం కాదు మనస్సు, మనస్సు యొక్క ఆందోళనమే వాంఛకీ కర్తృత్వ భావానికీ పృథక్ భావానికీ కారణం దానిని నిలిపి వేస్తే ఉండేదల్లా ప్రశాంతతే,అప్పుడు ఎరుక కలిగి ఉండటమంటే – "ఉండటమే" త్రిపుటమైన జ్ఞానము, జ్ఞేయము,
అని సహజానంద స్వామి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో దివ్యానంద సరస్వతి, నిర్మలానంద స్వామి, శాంతానంద స్వామి, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి కార్యాచరణ క్యాలెండర్ విడుదల చేయాలని

### ప్రజావాణిలో వినతి పత్రం అందజేత



అచ్చంపేట సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం కార్యాచరణ క్యాలెండర్ విడుదల చేయాలని సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు సందర్భంగా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఇండియా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగ ఖాళీలను తక్షణమే గుర్తించి స్పష్టమైన టైం బోర్డు కార్యాచరణ క్యాలెండర్ తో భర్తీకి ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు దివ్యాంగుల ఉద్యోగ నియామకాలకు సంబంధించిన కొన్ని అంశాలపై అధికారులతో చర్చించారు దివ్యంగా నిరుద్యోగులు జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కోసం జీవో ఎంఎస్ నెంబర్ 19 జారీ చేయడంతోనే ప్రభుత్వం బాధ్యత మిగిసి పోలేదని రాజశేఖర్ అన్నారు క్షేత్రస్థాయిలో అరుదైన ప్రతి దివ్యాంగుడికి అవకాశాలు అందేలా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో తక్షణమే ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించాలని కోరారు నాగర్ కర్నూల్ జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల వివరాలను కలెక్టర్ పర్యవేక్షణలో సక్రమంగా సేకరించేలా తక్షణమే ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఖాళీల గుర్తింపు నుంచి నియామక పత్రాల అందజేత వరకు మొత్తం ప్రక్రియను రాబోయే మూడు నెలల్లో రిక్రూట్మెంట్ పూర్తి చేసి దివ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా నియామకాల్లో సుదీర్ఘకాలంగా శివుడు అన్యాయానికి గురవుతున్న శారీరక వికలాంగులు కు న్యాయం చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గం అధ్యక్షులు దేవేందర్ కొల్లాపూర్ అధ్యక్షులు బండి ఆశన్న నాగర్ కర్నూల్ అధ్యక్షులు భీంసాగర్ కొల్లాపూర్ అధ్యక్షులు కోశాధికారి రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి శిరీష నారాయణమ్మ రామకృష్ణ ఉపాధ్యక్షులు వెంకటయ్య గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య జిల్లా సీనియర్ నాయకులు విజయ్ బాలవీర్ లక్ష్మి మంగమ్మ రాముడు కిరణ్ భాస్కర్ శ్యాంసుందర్ తిరుపతి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ అధికారుల తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం

బెల్లంపల్లి, సెప్టెంబరు 28 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మున్సిపల్ అధికారుల తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్‌చైర్మన్ బత్తుల సుదర్శన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో పేదలకు పట్టాలు అందించడంతో ప్రజలు తమ సొంత స్థలాల్లోనే ఇళ్లు నిర్మించుకుంటున్నారని తెలిపారు. పోస్టాఫీసు బస్తీకి చెందిన భాగ్యలక్ష్మికి ఇంటి నిర్మాణానికి అనుమతి తీసుకోలేదనే కారణంతో మున్సిపల్ అధికారులు రూ.5.79 లక్షల పెనాల్టీ విధించారని పేర్కొన్నారు. ప్రజలు ఇళ్లు నిర్మించుకునే సమయంలో అధికారుల చర్యలతో భయభ్రాంతులకు గురవుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ అధికారుల తీరుతో రియల్టర్లకు ప్రయోజనం కలిగే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. బెల్లంపల్లి ప్రజల తరపున సమస్యలపై పోరాడేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని సుదర్శన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, కౌన్సిలర్లు తాండ్ర స్రవంతి, రామకృష్ణ, సల్ల రజిత, ఈట కమల, కాంపెల్లి రాజం, రాజకుమార్, తిరుమల వాసు, నాయకులు ఈట రాకేష్, ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి ఝాన్సీకి అండగా సాదే రాజు

### నాడు కూలీ.. మేకల కాపరి.. నేడు వైద్య విద్యార్థిని

### మొదటి ఏడాది చదువుకు రూ.లక్ష అందజేత..

### ఐదేళ్ల మెడిసిన్ పూర్తయ్యే వరకు అండగా ఉంటానని రాజుహామీ

### విద్యాపరంగా దత్తత తీసుకున్న సాదే రాజు



అచ్చంపేట: సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : "కూడు కోసం కూలి.. కల కోసం చదువు" అంటూ పేదరికాన్ని జయించి మెడిసిన్‌లో సీటు సాధించిన అచ్చంపేటకు చెందిన చదువుల తల్లి ఝాన్సీకి మానవతా హస్తం అందింది. వైద్య విద్యార్థిని ఝాన్సీ విజయగాథకు స్పందించిన అచ్చంపేటకు చెందిన విద్యావంతుడు, సమాజహితం కోరే సాదే రాజు.. ఆమె వైద్య విద్యకు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారు.
ఝాన్సీ కుటుంబ పరిస్థితులను తెలుసుకునేందుకు సోమవారం పట్టణంలోని సాయినగర్ కాలనీలో స్వయంగా ఆమె ఇంటికి వెళ్లిన సాదే రాజు.. అక్కడి పరిస్థితులను చూసి చలించిపోయారు. చిన్న రేకుల షెడ్డులో కుటుంబం జీవించడం, సొంత ఇల్లు, భూమి లేకపోవడం, తల్లిదండ్రులు కూలి, మేకల కాపరి పనులపై ఆధారపడటం వంటి పరిస్థితులను స్వయంగా తెలుసుకున్నారు. ఇన్ని ఇబ్బందుల మధ్య కూడా ఝాన్సీ చదువుపై చూపుతున్న పట్టుదలను చూసి ఆమెకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.
మొదటి ఏడాది చదువుకు రూ.లక్ష సాయం
నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఝాన్సీకి సీటు వచ్చిన విషయం తెలుసుకున్న సాదే రాజు.. మొదటి సంవత్సరం వైద్య విద్యకు అవసరమైన ఖర్చుల కోసం రూ.లక్ష నగదును అందజేశారు. ఈ సందర్భంగా లక్ష రూపాయలను అందుకున్న ఝాన్సీ తండ్రి మల్లయ్య కన్నీళ్లతో కృతజ్ఞతలు తెలిపారు.
కేవలం మొదటి ఏడాదితో తన సహాయం ముగియదని.. ఝాన్సీ ఐదేళ్ల వైద్య విద్య పూర్తయ్యే వరకు అవసరమైన ఖర్చులకు తనవంతు సహకారం అందిస్తానని సాదే రాజు హామీ ఇచ్చారు. చదువు కొనసాగించే క్రమంలో ఎలాంటి విద్యాపరమైన అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.
విద్యాపరంగా దత్తత:
పేదరికం కారణంగా ప్రతిభావంతురాలైన విద్యార్థిని చదువు మధ్యలో ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఝాన్సీని విద్యాపరంగా దత్తత తీసుకుంటున్నట్లు సాదే రాజు ప్రకటించారు.

"ఝాన్సీకి మెడిసిన్‌లో సీటు రావడం గొప్ప విషయం. అయితే ఆ సీటును నిలబెట్టుకుని ఐదేళ్ల వైద్య విద్యను పూర్తిచేయడం ఆమె కుటుంబానికి ఆర్థికంగా చాలా కష్టమైన విషయం. ఆమె కుటుంబ పరిస్థితులను స్వయంగా చూసిన తర్వాత నా వంతుగా ఆమె చదువు పూర్తయ్యే వరకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను" అని సాదే రాజు తెలిపారు.
'నేను పడిన కష్టాలు ఇతరులకు రావొద్దు'
ఝాన్సీ కుటుంబ పరిస్థితులను చూసిన తర్వాత తన విద్యాభ్యాస సమయంలో ఎదుర్కొన్న కష్టాలను కూడా సాదే రాజు గుర్తు చేసుకున్నారు. "నేను చదువుకునే రోజుల్లో కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. ఆ కష్టాలు ఎంత బాధాకరంగా ఉంటాయో నాకు తెలుసు. అలాంటి పరిస్థితులు మరొకరి జీవితంలో రాకూడదనే ఉద్దేశంతోనే ఝాన్సీ చదువుకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను" అని ఆయన పేర్కొన్నారు.
పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ ఉన్న విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే వరకు సమాజం చేయూతనివ్వాలని ఆయన అన్నారు. ఝాన్సీ తన పరిస్థితులను అధిగమించి వైద్య విద్యలో సీటు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.
కూలి నుంచి మెడికల్ కాలేజీ వరకు..
ఝాన్సీ విజయం సాధారణమైనది కాదు. కుటుంబ పరిస్థితుల దృష్ట్యా అవసరమైనప్పుడు వ్యవసాయ కూలీగా పనిచేసింది. తండ్రి అనారోగ్యంతో మేకలు కాయలేని సమయంలో మేకల వెంట వెళ్లింది. పగలంతా పనుల్లో నిమగ్నమై.. రాత్రి వేళ పుస్తకాలతో కుస్తీ పట్టింది.
సెల్‌ఫోన్, ఆడంబరాలకు దూరంగా ఉంటూ.. సమయం దొరికినప్పుడల్లా చదువుకే ప్రాధాన్యం ఇచ్చింది. అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి వెయ్యి మార్కులకు 975 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచింది. అనంతరం నీట్‌లో ఉత్తీర్ణత సాధించి నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది.
ఒక చేయూత.. ఒక జీవితానికి బాట
ఒక పేద విద్యార్థి ప్రతిభను గుర్తించి ఆమె చదువుకు అండగా నిలిస్తే.. అది ఒక్క కుటుంబానికే కాదు, భవిష్యత్తులో సమాజానికీ ఉపయోగపడుతుంది అని అంటాడు రాజు. మేకల వెంట నడిచిన ఝాన్సీ అడుగులు.. ఇక మెడికల్ కాలేజీ వైపు సాగనుంది కూలి పనులు చేసిన చేతులు.. రేపు తెల్లకోటు ధరించబోతుంది.
చిన్న రేకుల షెడ్డులో వెలిగిన చదువు దీపం.. భవిష్యత్తులో పేదల జీవితాల్లో ఆరోగ్య వెలుగులు నింపాలని సాదే రాజు ఝాన్సీని అభినందించారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

## - కనీస పెన్షన్ రూ.15 వేలకు పెంచాలి..
## - సీపీఆర్ఎంఎస్ వైద్య పరిమితి రూ.25 లక్షలకు పెంచాలి

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీలో అడ్‌హాక్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 9న ఘనంగా నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం కావడానికి సహకరించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు నాయకులు కృతజ్ఞతలు, ధన్యవాదాములు తెలిపారు. ఈ సమ్మేళనం నిర్వహణకు సంబంధించిన రాబడి, ఖర్చులపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఆత్మీయ సమ్మేళనం కు 2 లక్షల 93 వేల 700 వ్యయం అయింది .48 వేల 300 మిగులు బడ్జెట్ గా తేలినట్లు ఈ సందర్భంగా వివరాలు తెలిపారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన అడ్‌హాక్ కమిటీ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో దానిని ఏకగ్రీవంగా రద్దు చేస్తూ ఏక గ్రీవంగా తీర్మానించారు. మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘాన్ని త్వరగా అధికారికంగా రిజిస్ట్రేషన్ చేయడానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న కార్యవర్గాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించాలని సమావేశంలో తీర్మానించారు. కనీస పెన్షన్‌ను రూ.15 వేలకు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడంతో పాటు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, బీఎంఎస్, హెచ్ఎంఎస్



జాతీయ కార్మిక సంఘాల నాయకులు ఈ అంశంపై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ప్రారంభం కానున్న 12వ వేతన ఒప్పందం ముసాయిదాలో కోల్ఇండియా పరిధిలోని సింగరేణి సహా బొగ్గు పరిశ్రమ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను కూడా పొందుపరచాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు వైద్య సదుపాయాల కోసం ప్రస్తుతం సీపీఆర్ఎంఎస్ ద్వారా అందుతున్న రూ.8 లక్షల పరిమితిని రూ.25 లక్షలకు పెంచాలని, సింగరేణి ఆసుపత్రుల్లో థైరాయిడ్, షుగర్ తదితర వ్యాధులకు చికిత్స పొందుతున్న విశ్రాంత ఉద్యోగుల నుంచి రుసుములు వసూలు చేయకుండా ఉచిత వైద్యం అందించాలని తీర్మానించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం యోగా కేంద్రంతో పాటు సంఘ కార్యాలయం ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించాలని, ప్రజాప్రతినిధులు ఆర్థికంగా సహకరించాలని కోరారు.

సంఘం కార్యకలాపాలను కొనసాగించేందుకు సభ్యుల నుంచి సభ్యత్వ రుసుమును వసూలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అవసరమైన సందర్భాల్లో సభ్యులకు సహాయం అందించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని తీర్మానించారు. సంఘ కార్యకలాపాల కోసం హైదరాబాద్, కొత్తగూడెం తదితర ప్రాంతాలకు వెళ్లి ప్రభుత్వ, సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రాలు సమర్పించేందుకు అయ్యే ఖర్చులతో పాటు సంఘ నిర్వహణ వ్యయాలను సభ్యత్వ నిధి ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కూడా సీనియర్ సిటిజన్లలో భాగమైనందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ బస్ పాసులు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్లకు ఉచిత రైలు పాస్ తో ప్రయాణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు లేని సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఇళ్ల లేదా ప్లాట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం బలోపేతం, సభ్యుల సంక్షేమం, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, గౌరవ సలహాదారు పెట్టం లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అలిఒయిన గంగన్నతో పాటు అడ్‌హాక్ కమిటీ నాయకులు మామిడిపల్లి అంజయ్య, పేరాల రాజమల్లు, పోతురాజుల చంద్రయ్య, దొంతుల సాయన్న, చిందం మల్లేష్, గోల్కొండ లక్ష్మీనారాయణ, బూర్ల జ్ఞాని, మేకల కృష్ణమూర్తి, ఎం.డి. ఖలీల్ పాషా, కుసుమ శంకర్, ఐ. రామయ్య, పి. రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి లారీ నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

మునగాల, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : మద్యం సేవించి వాహనం నడిపిన ఓ లారీ డ్రైవర్‌కు జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు మునగాల ఎస్ఐ ఎం.సంజీవ్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 25వ తేదీన మునగాల యూటర్న్ వద్ద ఎన్‌హెచ్ 65 రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన పెద్దపోగు అవినాష్ తండ్రి పాపారావు అనే వ్యక్తి మద్యం మత్తులో లారీ నడుపుతూ పట్టుబడ్డాడు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో అతడు మద్యం సేవించినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం నిందితుడిని కోదాడ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎం.డి. ఉమర్ ముందు హాజరుపరిచారు. కేసు విచారించిన మేజిస్ట్రేట్, నిందితుడికి ఒక రోజు జైలు శిక్షతో పాటు 2,000ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ప్రయాణికులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఎస్ఐ. సంజీవ రెడ్డి హెచ్చరించారు.

## కొల్లాపూర్‌లో ఘనంగా 'ప్రపంచ రేబిస్ దినోత్సవ' అవగాహన కార్యక్రమం

కొల్లాపూర్, సెప్టెంబర్ 28:(విజన్ ఆంధ్ర) : ప్రపంచ రేబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొల్లాపూర్‌లో యాంటీ రేబిస్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జంతువుల కాటు వల్ల కలిగే ప్రమాదాలు, రేబిస్ వ్యాధి వ్యాప్తి, నివారణ చర్యలు , టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు, విద్యార్థులకు నిపుణులు అవగాహన కల్పించారు. కుక్క లేదా ఇతర జంతువులు కరిచిన వెంటనే ఆ గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడిగి, ఆలస్యం చేయకుండా సమీపంలోని వైద్యులను సంప్రదించి వ్యాధి నిరోధక టీకా తీసుకోవాలని సూచించారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడం ద్వారా ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. రేబిస్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, పురపాలక , అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్, అధికారి శంకర్, డాక్టర్ చంద్రశేఖర్ పురపాలక కమిషనర్ శంకర్, అటవీ శ్రేణి అధికారి వాణి కుమారి, నార్లాపూర్ వైద్యాధికారి డాక్టర్ జి. జె. పాల్, కోడైర్ పశువైద్య సహాయ శస్త్రవైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఆంగ్ల ఉపాధ్యాయుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో సాహిద్ భగత్ సింగ్ 119వ జయంతి

**భగత్‌సింగ్ కలలుగన్న భారతదేశంలో నేడు ప్రజలు ఓటు హక్కు కోసం పోరాడుతున్నారు**

**సర్ ప్రక్రియలో తప్పిదాలపై సమగ్ర విచారణ జరపాలి, జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్ట్ చేసి దేశద్రోహం కింద కేసు పెట్టాలి**

**దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న**

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 28 ( విజన్ ఆంధ్ర) భగత్‌సింగ్ కోరుకున్న స్వాతంత్ర్యం కేవలం బ్రిటిష్ పాలన నుంచి అధికార బదిలీ కాదని, దోపిడీ, అసమానతలకు ముగింపు పలికి సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక, ప్రజాస్వామ్య న్యాయంపై ఆధారపడిన సమాజ నిర్మాణం కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారని, ఆ సమాజం కోసం నేటి యువత, విద్యార్థులు ఈ దేశ ప్రజలందరూ పాటుపడాలని డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ నాడు దేశ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం చేస్తే... నేడు అదే ప్రజాస్వామ్య వ్యవస్థకు , రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్ పేరుతో నేడు 13 కోట్ల ఓట్లను తొలగించారని నేడున్న కేంద్ర ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఉన్న వారి ఓట్లను తొలగించడం వారి బాధ్యతగా ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరిస్తున్నాడు కావున జ్ఞానేశ్ కుమారును ఆ పదవి నుండి తక్షణమే తొలగించి దేశద్రోహం కింద అరెస్టు చేసి విచారణ జరిపించాలని వారు కోరారు ఓటు ప్రజాస్వామ్య



హక్కులలో కీలకమైన భాగమని, అందువల్ల సర్ ప్రక్రియలో ఒక్క అర్హుడి ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా పూర్తి పారదర్శకత ఉండాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని అన్నారు. సర్ లో నమోదైన తప్పిదాలు, నోటీసుల ప్రక్రియ, ఓటర్లకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఎన్నికల సంఘం పూర్తి వివరాలను ప్రజల ముందు ఉంచాలని బాధ్యతారాహిత్యం లేదా చట్టవిరుద్ధ చర్యలు ఏవైనా విచారణలో నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ప్రజలు యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొగిలి లక్ష్మణ్, మాడిశెట్టి సత్యనారాయణ, ఎండి రబ్బాని, పొనగంటి ఏసేపు, మాడిశెట్టి కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రెసిడెన్షియల్ పాఠశాలలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి: సి.ఎస్ సంజయ్ జాజు.

మహబూబ్‌నగర్ : జిల్లాలోని బి.సి, ఎస్.సి, ఎస్.టి, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన ఆహారం, సురక్షితమైన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరుపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుండి, కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, సంబంధిత అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ, రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో పారిశుధ్యం, తాగునీరు, ఆహార నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, ఆరోగ్య పరిస్థితులు, మౌలిక వసతులను అధికారులు తరచుగా తనిఖీ చేయాలని తెలిపారు. అలాగే విద్యార్థుల హాజరుతో పాటు సిబ్బంది హాజరును కూడా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, మానసిక స్థితిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట కౌన్సెలింగ్ సదుపాయాలను బలోపేతం చేయాలని సూచించారు. విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని చెప్పారు.

రెసిడెన్షియల్ పాఠశాలల్లో జరుగుతున్న తనిఖీలను ఒకే సమగ్ర యాప్ ద్వారా పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంస్థలో నిర్వహించే తనిఖీల వివరాలు, గుర్తించిన లోపాలు, తీసుకున్న చర్యలు, వాటి పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. సాంకేతికతతో పాటు క్షేత్రస్థాయి మానవ పర్యవేక్షణ కూడా సమాంతరంగా కొనసాగాలని స్పష్టం చేశారు.

పాఠశాలల్లో అమలు చేస్తున్న మంచి విధానాలు, ఉత్తమ పద్ధతులను జిల్లాల మధ్య పరస్పరం పంచుకోవాలని, తద్వారా అన్ని రెసిడెన్షియల్ సంస్థల్లో మెరుగైన ప్రమాణాలను అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి శాశ్వత పరిష్కారాలు చూపే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,




వంటశాలలు, ఆహార పదార్థాల నిల్వ, పారిశుధ్యం తదితర అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. క్యాంపస్ పరిసరాల్లో డ్రైనేజీ, పెస్ట్ కంట్రోల్, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని, అవసరమైన చోట సంబంధిత శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయకుమారి, జిల్లా ఎస్ .సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత, జిల్లా ఎస్.టి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి ఛత్రు నాయక్, ఆర్.సి.ఓ లు, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్



భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.

ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సింగరేణి బకాయిలపై బీజేపీ పోరుబాట

బెల్లంపల్లి సెప్టెంబర్ 28 విజన్ ఆంధ్ర : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల చెల్లింపు కోసం బీజేపీ పోరాటానికి సిద్ధమైంది. ఈ నెల 30న బుధవారం ఉదయం 10 గంటలకు బెల్లంపల్లి పట్టణంలోని సీసీసీ ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న హెచ్‌పీ పెట్రోల్ పంప్ సమీపంలో ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నాకు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, శాసనసభ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్, ఎంపీ గోడం నగేష్, పాల్వాయి హరీశ్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం బెల్లంపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, పట్టణ, మండల అధ్యక్షులు దార కళ్యాణి, సూరం సంపత్, గజ్జెల్లి రాజ్‌కుమార్, నగేష్, సంతోష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల.

## ప్రజావాణికి 130 పిర్యాదుల స్వీకరణ

మహబూబ్ నగర్ :ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల అధికారులకు ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని డి.ఆర్.ఓ వారికి భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని అన్నారు.

ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్,



అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 130 వినతులను అధికారులు స్వీకరించారు.

జిల్లా అధికారుల సమావేశం

ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో డి.ఆర్.ఓ ఎ. నిర్మల మాట్లాడుతూ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9 నుండి అక్టోబర్ 8 వరకు పోషన్ మా లో బాగంగా "మన అంగన్‌వాడీ -- మన బాధ్యత" అనే థీమ్‌తో చేపడుతున్న పోషణ కార్యక్రమం లో భాగంగా పిల్లలకు, గర్భిణీలకు పోషకాహారం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడం తో పాటు వయోవృద్ధుల సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించే కార్యక్రమాలకు మహిళా, శిశు సంక్షేమ శాఖకు విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ తో పాటి సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. అలాగే, ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా సీనియర్ సిటిజన్ల కోసం పాటల పోటీలు, యోగా తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యాశాఖ సహకారంతో పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించి, తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యల పట్ల గౌరవం, కుటుంబ, మానవతా విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. మండలస్థాయి అధికారులు, సిబ్బంది ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు విజయవంతంగా జరిగేలా సమన్వయం చేసుకోవాలని డి. ఆర్.ఓ ఎ. నిర్మల సూచించారు.

కసమావేశంలో భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జెడ్. పి. సి.ఈ.ఓ ఇంచార్జి డి. పి.ఓ వెంకట రెడ్డి, డి. ఆర్. డి.ఓ నరసింహులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డులతో.. తపాలా బిళ్లతో అరుదైన గుర్తింపు!

## డా.జావేద్‌కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుస గౌరవాలు

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ): జయనగర్ కాలనీకి చెందిన డా.జావేద్ విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానం, సామాజిక సేవ, రైతు సంక్షేమం, రచనా రంగాల్లో విశేష కృషి చేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఇప్పటికే గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లో భాగస్వామిగా నిలిచిన ఆయనకు తాజాగా మరో గిన్నిస్ ప్రపంచ రికార్డు దక్కడంతో పాటు, రైతు సంక్షేమానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన పేరుతో ప్రత్యేక తపాలా బిళ్ల విడుదల కావడం విశేషంగా నిలిచింది. 1,572 మంది రచయితలతో ప్రపంచ రికార్డు 2026 జూలై 26న తమిళనాడులోని చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో డా.జావేద్ పాల్గొన్నారు. ఒకేసారి అత్యధిక మంది రచయితలు తమ స్వంత పుస్తకాలపై సంతకాలు చేసిన కార్యక్రమంలో మొత్తం 1,572 మంది రచయితలు పాల్గొన్నట్లు గిన్నిస్ ప్రపంచ రికార్డు ధ్రువపత్రంలో పేర్కొన్నారు. ఈ ఘనతకు గుర్తింపుగా చెన్నైలో డా. జావేద్‌కు గిన్నిస్ ప్రపంచ రికార్డు అధికారిక ధ్రువపత్రాన్ని అందజేశారు. ఇంతకుముందు ప్రచురితమైన సుమారు 19.4 అడుగుల ఎత్తు, 1.1 లక్షలకు పైగా పేజీలతో కూడిన భారీ పుస్తకానికి డా. జావేద్ సంపాదకుడిగా వ్యవహరించారు. ఇంజినీరింగ్, వైద్యం, కళలు, శాస్త్ర విజ్ఞానం తదితర విభిన్న రంగాలకు సంబంధించిన పరిశోధనా అంశాలతో రూపొందిన ఈ భారీ పుస్తకానికి గిన్నిస్ ప్రపంచ రికార్డు గుర్తింపు లభించింది.

**రైతు సేవలకు ప్రత్యేక తపాలా బిళ్ల**

రైతుల సంక్షేమం కోసం డా. జావేద్ అందిస్తున్న సేవలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భూమిబంధన్ సంక్షేమ సంస్థ ద్వారా రైతుల కోసం చేపట్టిన కార్యక్రమాలను గుర్తిస్తూ తమిళనాడు తపాలా శాఖ ద్వారా ఆయన పేరుతో రూ.5 విలువైన ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారు. భూమిబంధన్ సంక్షేమ సంస్థ వ్యవస్థాపకుడు, సంచాలకుడిగా డా. జావేద్ ఇప్పటివరకు 40కి పైగా గ్రామాలను సందర్శించి రైతులకు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. స్వయంచాలక ఎరువుల పంపిణీ యంత్రం, బిందు సేద్యం, పంటలకు వచ్చే వ్యాధులను ముందుగానే గుర్తించే విధానాల అభివృద్ధిలోనూ ఆయన భాగస్వామ్యమయ్యారు.

**70కి పైగా పరిశోధనా వ్యాసాలు**

విద్య, పరిశోధన రంగాల్లోనూ డా. జావేద్ విశేష కృషి చేశారు. 70కి పైగా అంతర్జాతీయ పరిశోధనా వ్యాసాలను ప్రముఖ పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో ప్రచురించారు. 15కి పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రికలకు సంపాదక మండలి సభ్యుడిగా, సలహా మండలి సభ్యుడిగా, పరిశీలకుడిగా సేవలందిస్తున్నారు. ఆయన పరిశోధనలకు సంబంధించి 12 మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రచురితమయ్యాయి. వాటిలో ఒకటి మంజూరైంది. మరో నాలుగు మేధోసంపత్తి హక్కుల నమోదు పత్రాలు ప్రపంచ మేధోసంపత్తి సంస్థ స్థాయిలో ఎంపికయ్యాయని తెలిపారు. యువ శాస్త్రవేత్త, ఉత్తమ పరిశోధకుడు తదితర విభాగాల్లో 13 అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పురస్కారాలతో పాటు సామాజిక సేవకు జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

**అంతర్జాతీయ వేదికలపై ప్రసంగాలు**

భారత్‌తో పాటు మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దుబాయ్, నేపాల్ తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 15కి పైగా ప్రధాన ప్రసంగాలు, పరిశోధనా ప్రదర్శనలు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నారు. గత 12 సంవత్సరాలుగా ప్రాజెక్టుల సమన్వయకర్తగా వందలాది విద్యార్థుల ప్రాజెక్టులకు డా. జావేద్ మార్గదర్శకత్వం అందిస్తున్నారు. వినూత్న ఆలోచనలను ఉపయోగకరమైన ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంతో పాటు స్వయం ఉపాధి, నూతన వ్యాపార



ఆలోచనల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. వివిధ సంస్థలతో కలిసి అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నారు. డా. జావేద్ తల్లిదండ్రులు జయనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయన తండ్రి దివంగత ఎం.డి. గౌస్ ప్రభుత్వ విద్యారంగంలో పీజీహెచ్‌ఎంగా సేవలందించి పదవీ విరమణ పొందారు. 2026 ఫిబ్రవరిలో ఆయన కన్నుమూశారు. తండ్రి విద్యారంగంలో అందించిన సేవల స్ఫూర్తితో డా. జావేద్ విద్య, పరిశోధన, యువతకు మార్గదర్శకత్వం వంటి రంగాల్లో ముందుకు సాగుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని బ్రిగ్-ఐసీలో ఎలక్ట్రానిక్స్, సమాచార ప్రసార విభాగంలో ఆచార్యుడిగా డా. జావేద్ సేవలందిస్తున్నారు. పొందుపరిచిన వ్యవస్థలు, అత్యంత సూక్ష్మ స్థాయి సమగ్ర విద్యుత్ వలయాలు, డిజిటల్ చిత్ర విశ్లేషణ, వస్తు అంతర్జాలం, కృత్రిమ మేధ, యంత్ర మానవ సాంకేతికత వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో ఆయనకు నైపుణ్యం ఉంది. విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానంతో పాటు రైతు సంక్షేమం, సామాజిక సేవలకు డా.జావేద్ అందిస్తున్న సేవలకు వరుసగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం పట్ల జయనగర్ కాలనీ వాసులు, విద్యార్థులు, సహచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ మెడికల్ విద్యార్థులకు ప్రభుత్వం తీరుతో నష్టం

హైదరాబాద్ సెప్టెంబర్28:( విజన్ ఆంధ్ర ) మెడికల్ సీట్లలో స్థానికత మార్చే విధంగా ప్రభుత్వం తెచ్చిన జీవో లు 33, 150 ల కారణంగా పెను ప్రమాదం పొంచి ఉందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఈ జీవోలతో తెలంగాణ విద్యార్థులకు నష్టం జరుగుతుందని..ఇతర రాష్ట్రాల విద్యార్థులకు మేలు జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం చేసే ఇలాంటి జీవోలను రద్దు చేయాల్సింది పోయి..సుప్రీంకోర్టులో ప్రభుత్వం తరపున అడ్వకేట్ దాన్ని డిఫెండ్ చేయటమేమిటనీ ప్రశ్నిస్తూ సోమవారం వీడియో సందేశం విడుదల చేశారు. వెంటనే ఈ జీవోలను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ తెచ్చుకున్నదే ఇక్కడి ప్రజలకు అన్ని రంగాల్లో సర్వ హక్కుల కోసమని..కానీ కాంగ్రెస్ సర్కార్ ఆ హక్కులనే హరించేలా జీవోలు తెస్తోందని మండిపడ్డారు. 1 నుంచి 7 వ తరగతి వరకు చదివిన వాళ్లను స్థానికులుగా భావించాల్సింది పోయి 8 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ఇక్కడ చదివిన వాళ్లకు స్థానికులుగా అవకాశం ఇవ్వటమేమిటనీ ఆమె నిలదీశారు. దీని కారణంగా తమ పిల్లలు నష్టపోతున్నారని ఇప్పటికే విద్యార్థుల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మెడికల్ సీట్లలో తీసుకొచ్చిన ఈ స్థానికత విధానాన్ని రేపు అన్ని రంగాల్లో అమలు చేస్తారని..అదే జరిగితే తెలంగాణ యువత పెద్ద ఎత్తున నష్టపోవాల్సి వస్తుందన్నారు.

విపత్తుకు వ్యతిరేకంగా గళమెత్తాలి

ప్రభుత్వం తెచ్చిన జీవోలు తెలంగాణకు విపత్తు లాంటివని కవిత హెచ్చరించారు. దీనిపై కచ్చితంగా తెలంగాణ సమాజమంతా ప్రశ్నించాల్సిన అవసరముందని చెప్పారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో జేఏసీ ఛైర్మన్ గా ఉన్న ప్రొఫెసర్ కోదండ రాం ఈ అంశంపై గళమెత్తాలని..విద్యార్థులకు జరిగే నష్టాన్ని ప్రభుత్వానికి వివరించాలని కోరారు. అదే విధంగా తెలంగాణ మేధావి వర్గం, యువత, విద్యార్థులు అంతా కూడా ఈ జీవోలను వ్యతిరేకించాలన్నారు. ఇప్పటికే గ్రూప్ -1 లో స్థానికత అంశం కారణంగా తెలంగాణ విద్యార్థులు ఎంతో నష్టపోయారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోవాలని సూచించారు. లేదంటే తెలంగాణ ప్రజలు సరైన సమయంలో కర్రు కాల్చి వాత పెట్టటం ఖాయమన్నారు.

# ఐక్యంగా ముందుకు సాగితేనే గౌడ సమాజ అభివృద్ధి

**- డాక్టర్ బండి సాయన్న గౌడ్**

**- వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

వికారాబాద్: గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ద్వారా గౌడ్ ఉద్యోగులు, అధికారులు, వివిధ రంగాల్లోని ప్రొఫెషనల్స్‌ను ఐక్యం చేసి, సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు.

వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన గోపా సర్వసభ్య సమావేశానికి డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ, సుమారు 375 సంవత్సరాల క్రితమే బహుజనులను ఏకం చేసి, సామాజిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనులను సంఘటితం చేసి గోల్కొండను స్వాధీనం చేసుకుని, సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో గౌడ్ సమాజం ఐక్యంగా పనిచేసినప్పుడే చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరుగుతుందని, మనకు రావాల్సిన హక్కులు, వాటాలు సాధించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎన్ని కుల, ఉద్యోగ సంఘాల్లో సభ్యులుగా ఉన్నప్పటికీ, గోపాలో సభ్యత్వానికి అర్హత ఉన్న ప్రతి గౌడ్ ఉద్యోగి, అధికారి, ప్రొఫెషనల్ తప్పనిసరిగా సభ్యత్వం తీసుకుని జాతి ఐక్యత, విద్య, ఉద్యోగ, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రెముల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, ప్రయత్నం, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి మండలానికి చెందిన గౌడ్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ ముందుకు వచ్చి మండలాల వారీగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తే తక్కువ సమయంలోనే గోపా సభ్యత్వాన్ని విస్తృతం చేయవచ్చని తెలిపారు.



మరో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకురాల చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ, ముందుగా గౌడ్‌లు ఐక్యమై, అనంతరం యావత్ బహుజన సమాజాన్ని కలుపుకుని ముందుకు సాగితే రాష్ట్ర రాజకీయ, సామాజిక రంగాల్లో బలమైన శక్తిగా ఎదగగలమని అన్నారు. వ్యక్తిగత విభేదాలు, ఇతర సమస్యలను పక్కన పెట్టి ఐక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీ

సర్వసభ్యుల సమక్షంలో, వారి ఆమోదంతో వికారాబాద్ జిల్లా గోపా నూతన కమిటీని ప్రకటించారు.

- జిల్లా అధ్యక్షులు: డాక్టర్ కలాల్ సత్యనారాయణ గౌడ్
- ప్రధాన కార్యదర్శి: గోవింద్ సతీష్ గౌడ్
- ప్రధాన కార్యదర్శి: వెంకటేష్ గౌడ్

ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బండి సాయన్న గౌడ్, వికారాబాద్ జిల్లాలో గోపా సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచి, గౌడ్ ఉద్యోగులు, అధికారులు, ప్రొఫెషనల్స్‌ను ఒకే వేదికపైకి తీసుకురావాలని సూచించారు. సమావేశాన్ని గోవింద్ సతీష్ గౌడ్ సమన్వయంతో చక్కగా నిర్వహించగా, గౌండ్ల వెంకటేష్ గౌడ్ సమావేశానికి హాజరైన సభ్యులను ఆహ్వానించి, అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, జిల్లా గౌడ పెద్దలు బండెప్ప గౌడ్, బాలరాజ్ గౌడ్, నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# నాడు సైమన్ గో బ్యాక్.. రానున్న రోజుల్లో సర్ గో బ్యాక్...

అందులో ఏడుగురికి ఏడుగురు బ్రిటిషర్లు ఉంటే మాకు ఏం న్యాయం ఏం జరగుతుందని లాలా లజపతి రాయ్ ఉద్యమం లేవదీశారు. సైమన్ గో బ్యాక్ నినాదాన్ని ఇచ్చారు.

దేశమంతా ఏకమైంది. ఆందోళనలపై లాఠీఛార్జీ చేశారు. అందులో లాలాలజపతి రాయ్ చనిపోయారు. అప్పుడు భగత్ సింగ్ జెండా ఎత్తారు. 1929 తర్వాత వందేళ్ల అనంతరం మోదీజీ ఎన్నికల కమిషన్‌ను సైమన్ కమిషన్ మాదిరే

ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నారు. బ్రిటిష్ జనతా పార్టీ అవే ఎత్తుగడలు వేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చాక రాజ్యాంగ సభలో చర్చించి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇచ్చారు. గతంలో రాజులు రాజ్యాలు పాలించారు. రాజులు నిర్ణయించే వారు ఎవరు పాలించాలో..? దేశంలో ప్రజలే పాలకులను నిర్ణయిస్తున్నారు.. నాడు పాకిస్థాన్ నుంచి కొంత మంది వచ్చారు. జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాల నుంచి వచ్చారు. దాంతో నాడు వివరాలు అడిగారు. నాడు ఓటు హక్కు ఇచ్చేందుకు తాత ఎవరు, తండ్రి ఎవరనే వివరాలు అడిగారు. ఓ రికార్డు కోసం నాడు చేశారు. తర్వాత అనేకసార్లు SIR ప్రక్రియ జరిగింది. ప్రతిసారి ఓటు హక్కు ఇచ్చేందుకు దాన్ని చేపట్టారు. ఈసారి ఓటు హక్కు తొలగించేందుకు చేస్తున్నారు...

2014లో మోదీ ప్రధానమంత్రి అయ్యారు. నాడు 81 కోట్ల ఓట్లు, 2019లో మోదీ ప్రధానమంత్రి అయ్యారు. 91 కోట్ల ఓట్లు, 2024లో 97 కోట్ల ఓట్లు.. 2029 ఎన్నికలకు సంబంధించి 13 కోట్ల ఓట్లు తొలగించారు. దేశంలో జనాభా పెరిగితే ఓట్లు పెరుగుతాయి. నాడు దేశంలో 35 కోట్ల జనాభా ఉంటే ఇప్పుడు 140 కోట్ల జనాభా. ఏటా జనాభా పెరుగుతోంది. మన ఓటు హక్కును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించుకున్నాం. ఎందుకు ప్రధానమంత్రి మోదీ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ కోట్ల ఓట్లు తొలగిస్తారు. దాని అర్థం ఏమిటి?

ప్రజల సగటు ఆయుర్దాయం పెరిగింది. ఓట్లు పెరుగుతాయి. గతంలో ఓట్లు పెరిగిన తీరు చూడండి. ఇప్పుడు 30 కోట్ల ఓట్లు తొలగించాని మోదీ చూస్తున్నారు. తనను ఎవరైతే వ్యతిరేకించారో వాళ్ల ఓట్లు తొలగిస్తారు. వాళ్లకు ఉన్న ఆయుధం వాట్సాప్, సోషల్ మీడియా. ఎవరైతే వాళ్లకు వ్యతిరేకంగా పోస్టులు పెడతారో, వాళ్ల మతం, కులం ఏవీ పట్టించుకోకుండా ఓట్లు తొలగిస్తారు. మోదీజీకి అనుకూలంగా ఉన్నవారికి ఓటు హక్కు ఉంటుంది.

గతంలో బూత్ లెవల్ అధికారం బూత్ లెవల్ అధికారికి, కలెక్టర్ అధికారం కలెక్టర్‌కి ఉండేది. ఇప్పుడు బూత్ లెవల్ అధికారి నుంచి ఎన్నికల కమిషన్ వరకు అన్ని అధికారాలు ఎన్నికల కమిషన్ గుప్పిట్లో పెట్టుకున్నారు. నా గ్రామంలో ఎవరు ఉన్నారో, ఎవరు చనిపోయారో, ఎవరు ఊరు వదిలారో నాకు తెలుసు..

ఇప్పుడు ఏఐ టెక్నాలజీ వాడి ఓట్లు తీసివేస్తున్నారు. ముగ్గురు ఎన్నికల కమిషనర్లలో ఇద్దరు కమిషనర్లకు తెలియకుండా జ్ఞానేష్ కుమార్ అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. మన భారత రాజ్యాంగ నేతలు ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని అభిలాషించారు. కానీ, ప్రధాని మోదీ.... .ఎన్నికల సంఘం పేరుతో పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ సమస్య కాదు.. దేశ ప్రజాస్వామిక సమస్య..

యాంకర్: గాంధీ పరివార్ వర్సెస్ సంఘ్ పరివార్ అని చెప్పారు కదా?

నార్త్ కొరియాలో కిమ్‌దే పార్టీ. ఆయనకే ఓటు వేయాలి. ఒకటే టీవీ ఆయననే చూపించాలి. జ్ఞానేష్ కుమార్‌ను పది రోజులు నార్త్ కొరియా పంపిస్తే, కిమ్ దగ్గర శిక్షణ తీసుకొని వచ్చి మోదీకి వందకు వంద శాతం ఓట్లు వేయిస్తారు..

సైమన్ గ్యోబాక్ నినాదం కింద నాడు దేశం ఏకమైనట్లు, రానున్న రోజుల్లో సర్ గో బ్యాక్ నినాదం కింద దేశం ఏకమవుతుంది. అది మమతా బెనర్జీ, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, స్టాలిన్ ఎవరైనా కావచ్చు. అంతా ఒకటవుతారు..

తెలంగాణలో విద్యార్థి సంఘాలు చాలా తక్కువ.. లెఫ్ట్, రైట్ సంఘాలున్నాయి. ఎన్ఎస్‌యూఐ ప్రభావం పెద్దగా లేదు. ఉత్తర భారతదేశంలో, దక్షిణ భారతదేశంలో రాజకీయాల శైలి వేరు... మా దగ్గర యూనివర్సిటీ లా కాలేజ్, ఆర్ట్స్ కాలేజీ నాయకునిగా ఏబీవీపీలో గెలిచిన వారు తర్వాత కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘంలో ఉన్నా, గ్రామానికి వెళ్లిన తర్వాత ఆ కుటుంబం కాంగ్రెస్‌లోనే ఉంటుంది. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు. స్టూడెంట్ రాజకీయాల్లో ఏబీవీపీ ప్రభావం ఉంటే.. రాజకీయాల్లోకాంగ్రెస్ ప్రభావం ఉంటుంది..

నేను 2006లో జడ్పీటీసీ సభ్యునిగా, 2007లో ఎమ్మెల్సీగా ఇండిపెండెంట్‌గా గెలిచా. ఆ రెండు సార్లు నేను కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించా.. అక్కడ రెండు పార్టీలే ఉన్నాయి.. కాంగ్రెస్, తెలుగుదేశం. నాకు జిల్లాలో కాంగ్రెస్ నాయకులతో పెద్దగా సంబంధాలు పెద్దగా లేవు.. ప్రభుత్వంపై పోరాడాలంటే ప్రతిపక్షమే మేలని భావించా.. అందుకే నేను తెలుగుదేశంలో చేరా.. ఆ పార్టీ నుంచి 2009, 2014లో ఎమ్మెల్యేగా గెలిచా. 2017లో కాంగ్రెస్‌లో చేరాను. 2019లో ఎంపీగా గెలిచాను...

రాష్ట్ర విభజన తర్వాత నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఉండడంతో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ప్రాధాన్యం తగ్గిపోయింది. మీరు మంచి నాయకుడు, మీరు నాయుడుతో కలిసి పని చేస్తే తెలంగాణలో ఇబ్బంది అని ప్రజలు చెప్పారు.. దాంతో నేను కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నాను. తెలుగుదేశం కేంద్రంలో ఎన్డీఏతో ఉంది. ఏపీలో ఎన్డీఏ ఉంది. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంది. నేను రెండింటితో పోరాడాల్సి ఉంది.. రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ తో పాటు నా శ్రేయోభిలాషులు కాంగ్రెస్‌లో ఉన్నారు... రాష్ట్రంలో 2014 ఎన్నికల తర్వాత పోటీ కేసీఆర్, రేవంత్ మధ్య పోటీగా మారింది. ఆయన నన్ను అనేక సార్లు జైలుకు పంపారు. నేను అసెంబ్లీకి కన్నా జైలుకే ఎక్కువ సార్లు పోయా... రాహుల్ గాంధీని కలిసిన తర్వాత 15 నిమిషాలు మాట్లాడాం.. ఆ రోజే ఆయన నా నాయకుడి అని నిర్ణయించుకున్నా... రాహుల్ గాంధీకి ఎటువంటి వ్యక్తిగత అజెండాలు లేవు.. ఆయనకు దేశమే ముఖ్యం.. నేను విద్యార్థి సంఘంలో ఉన్నా.. నాయుడు పార్టీలో ఉన్నా దేశం, రాష్ట్రం కోసం ఏదైనా చేయాలనుకున్నా... మేం దేశ సగటు కన్నా మిన్నగా ఉన్నాం. అయినా ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల నుంచి 50 నుంచి 60 వేల మంది పక్కకు వెళుతున్నారు.. ఏటా టీచర్లను నియమిస్తున్నాం. ఈ అంశంపై పరిశీలనకు విద్యా కమిషన్ ను నియమించా.. ఒక రిటైర్ ఐఏఎస్ అధికారి, ఒక యూనివర్సిటీ విద్యార్థి, ఇతర ప్రముఖులు అందులో సభ్యులు. వారి విదేశాల్లో అధ్యయనం చేశారు. గ్రామాలకు వెళ్లారు. ఎందుకు మీరు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపడం లేదని తల్లిదండ్రులను అడిగితే ఇంగ్లీష్ మీడియం లేదు, మీరు తెలుగు మీడియం చెబుతున్నారు.. మా పిల్లలకు ఇంగ్లీష్ మీడియం కావాలన్నారు.. ప్రైవేటులో నర్సరీ ఉంటుంది.. ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతుంది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలో ఇంగ్లీష్ మీడియం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలో ఇది ఉండదు. మేం పదో తరగతి తర్వాత చదివే విద్యార్థులకు మేం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏటా రూ. 2,500 కోట్లు ఇస్తున్నాం...కానీ ప్రైవేటు కాలేజీల్లో నాణ్యత ఉండడం లేదు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉండరు...

సంక్షేమానికి సంబంధించి పోటీ నడుస్తున్నప్పుడు పోటీ పడకతప్పదు.. ఎదుటి వాళ్లు ఫుట్‌బాల్ ఆడుతున్నప్పుడు, హాకీ ఆడుతున్నప్పుడు నేను కాలును, హాకీ స్టిక్‌ను ఉపయోగించకతప్పదు. చేతులు ఉపయోగిస్తే గోల్ చేయలేను. గెలవలేను. సంక్షేమ, ఉచిత పథకాలపై రాజకీయ పార్టీలు హామీలు ఇస్తున్నాయి. మేం ఇచ్చిన

హామీలు అమలు చేశాం. కానీ, బీజేపీ పెద్దలు సంక్షేమం, గ్యారంటీలు వద్దు అంటారు.. కానీ మోదీ పేరు అంటేనే సంక్షేమం గ్యారంటీ అంటున్నారు. మరి వారు చేసేది ఏంటీ? ఇచ్చిన హామీలు 90 శాతం నెరవేర్చకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీకి అనర్హులను చేస్తాంటే, అప్పుడు ప్రణాళిక సక్రమంగా ఉంటుంది. వేతనాలు, పింఛన్లు, కార్యాలయాల నిర్వహణ, సంక్షేమ పథకాల మీద ఖర్చు తప్పనిసరి. దాంతో అభివృద్ధికి పైసలు ఎక్కడ ఉన్నాయి. అందుకే మా రాష్ట్రంలో ఇంతకన్నా ఎక్కువ ఇవ్వలేమని పలుమార్లు స్పష్టంగా చెబుతున్నా.

మేం విద్యా విధానాన్ని గాడిన పెడుతున్నాం. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుంచి 12వ తరగతి వరకు భాష, నైపుణ్యాలు నేర్పుతున్నాం. ఇంగ్లీష్ అనుసంధాన భాష. ఉద్యోగాలు కల్పించే భాష, గ్రామాల్లో పిల్లలు మంచి చురుకైన వారు... కానీ తమ భావాలను వ్యక్తీకరించలేక ఆత్మన్యూనతకు గురవుతుంటారు. అందుకే 12వ తరగతిలోపు ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పుతున్నాం. 12వ తరగతి తర్వాత నైపుణ్యాలు నేర్పుతున్నాం...మా రాష్ట్రం నుంచి ఏటా దాదాపు 1.80 లక్షల మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. అందులో కేవలం 20 వేల మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారు. మిగతా వాళ్లు వాళ్ల చదువు, స్థాయికి తగని ఉద్యోగాలు చేస్తున్నారు. ఎందుకంటే వాళ్లకు అవసరమైన నైపుణ్యాలు లేవు. అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

పెట్టాం. సర్టిఫికెట్ల కోసం చదువు వద్దు.. నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నా. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్ర ఛైర్‌పర్సన్, శ్రీని రాజు వైస్ ఛైర్‌పర్సన్. మిగతా కార్పొరేట్ కంపెనీల అధిపతులు డైరెక్టర్లు.. ఉద్యోగాలు కల్పించే నైపుణ్యాలకు సంబంధించిన కోర్సుల రూపకల్పన వారి బాధ్యత. దాంతో వంద శాతం ఉద్యోగాలు వస్తున్నాయి.. 1956లో దేశంలో ఐటీఐలు ప్రారంభించారు. వాటిలో డీజిల్ మెకానిక్ వంటి కోర్సులు ఉంది. 70 ఏళ్ల తర్వాత ఆ కోర్సే ఉంది. ఇప్పుడు అంబాసిడర్ కారు లేదు. డీజిల్ మెకానిక్ లేదు. ఎక్కడా చూద్దామన్నా అంబాసిడర్ కారు లేదు. కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఒక్క అంబాసిడర్ కారు ఉంది. వాళ్ల పార్టీ గుర్తు. మరో కారే లేదు. నేను ఆ కోర్సులు తీసివేశాం. టాటా కంపెనీతో ఒప్పందం చేసుకున్నాం. 86 శాతం టాటా కంపెనీ నిధులు ఇస్తోంది. మేం 14 శాతం భరిస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీలు ఏర్పాటు చేశాం. సిలబస్ వాళ్లే తయారు చేస్తున్నారు. వాళ్లే ఉద్యోగాలు ఇస్తున్నారు. ఏఐతో వైట్ కాలర్ జాబ్‌లకు కాలం చెల్లింది. ఇప్పుడు బ్లూ కాలర్ జాబ్‌ల కాలం. అవి జర్మనీ, జపాన్, కొరియా దేశాలు ఇస్తున్నాయి. అక్కడ ఉద్యోగాలు చేసేందుకు వీలుగా జర్మన్, జపాన్, కొరియా భాషలు నేర్పిస్తున్నాం. ఆయా దేశాలతో ఒప్పందాలు చేసుకుంటున్నాం...

ఫైల్ ఉండంటాడు. ప్రధానమంత్రి అయిన తర్వాత గుజరాత్, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లకు ఉన్న అవకాశాలను ప్రోత్సహించాలి. గుజరాత్‌లో పోర్ట్ ఉంది. వాళ్లకు ఉన్న అవకాశం అది. మా దగ్గర ఎయిర్‌పోర్ట్, జ్ఞానవంతులు ఉన్నారు.. సత్య నాదెళ్ల, శంతను నారాయణన్, అజయ్ బంగా, ప్రేమ్ శ్రీవాత్సవ్ అంతా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. నాకు ఐఎస్‌బీ, ఐఐటీ, నల్సార్ ఉన్నాయి. ఎక్కడో నిపుణులుంటారో అక్కడకు కంపెనీలు వస్తాయి. సెమీ కండక్టర్ ప్రాజెక్టును చివరి నిమిషంలో గుజరాత్ తీసుకెళ్లారు.

ఇది ఉత్తరాది దక్షిణాది అంశం కాదు.. గుజరాత్, మిగతా దేశం వ్యవహారంలా ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలకు

తేడా ఉంది. మోదీ ఉత్తరప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా గుజరాత్‌కే అన్నీ తీసుకెళుతున్నారు. బెదిరించి తీసుకెళుతున్నారు. ఉత్తరప్రదేశ్‌కు ఎన్ని కంపెనీలు తీసుకెళ్లారు.. గుజరాత్‌కు ఎన్ని తీసుకెళ్లారు. మీరు మోదీని ఎదురుగా కూర్చొబెడితే అడుగుతా (యాంకర్ ప్రశ్నకు బదులుగా)

నియోజకవర్గాల పునర్విభజన సమస్య ఏమిటంటే రాజకీయాలు అంకెల ఆట... సమ ఉజ్జీల మధ్య సంప్రదింపులు సాగుతాయి.. బలవంతులు, బలహీనుల మధ్య కాదు...రాజకీయాల్లో మీ దగ్గర సంఖ్యా బలం ఉంటేనే ఢిల్లీ పిలిచి మాట్లాడుతుంది. లేకపోతే గేటు దగ్గరకు రానివ్వరు.. అందుకే నేను సాధారణమైన పరిష్కారం చూపుతున్నా... 1976లో ఇందిరా గాంధీ గారు 543 సీట్లకు లోక్‌సభ స్థానాలను ఫ్రీజ్ చేశారు.

కేంద్రం కుటుంబ నియంత్రణ పిలుపునిస్తే దక్షిణాది రాష్ట్రాలు అమలు చేశాయి. ఉత్తరాదిలో అది జరగలేదు. దీంతో జనాభాలో హెచ్చుతగ్గులు పెరిగాయి. అందుకే ఇందిరా గాంధీ గారు 25 ఏళ్లు ఆ సంఖ్యను ఫ్రీజ్ చేశారు. తర్వాత వచ్చిన వాజ్‌పేయి జీ మరో 25 ఏళ్లు దాన్ని పొడిగించారు. 2026లో మోదీ అలానే మరో 25 ఏళ్లు పొడిగిస్తే ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, మోదీజీ ... డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల పేరుతో పెద్ద రాష్ట్రాలకు మరింత ప్రాతినిధ్యం పెంచుతూ, చిన్న రాష్ట్రాలను ఖతం చేయాలని చూస్తున్నారు. కేరళలో ప్రస్తుతం 20 లోక్‌సభ సీట్లు, ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉన్నాయి. ఈ రెండింటి మధ్య 60 సీట్లు తేడా ఉన్నాయి. 50 శాతం పెంచితే కేరళలో 30, ఉత్తరప్రదేశ్‌లో 120 సీట్లు అవుతాయి. అప్పుడు ఈ రెండు రాష్ట్రాల మధ్య సీట్ల తేడా 90 అవుతుంది. ఒక్క నెంబర్‌తో అటల్ జీ ప్రభుత్వం పడిపోయింది.

# ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ ధర్నా

## - సి ఈ సీ జ్ఞానేష్ కుమార్ రాజీనామాకు డిమాండ్.



భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ గారి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు హాజరై మాట్లాడుతూ, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఇటీవల ప్రచురించిన కథనంలో ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు ఎస్ ఐ ఆర్ , ఓటర్ల నమోదు--తొలగింపు, ఫామ్-6 మార్పులు, ఓటర్ల డేటా నిర్వహణ వంటి అంశాలపై పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వెల్లడైందన్నారు. కథనం ప్రకారం, గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఈ అభ్యంతరాలు నమోదు అయినట్లు పేర్కొంది. ఈ పరిణామాలపై దేశ ప్రజలకు, ముఖ్యంగా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడికి ఎన్నికల కమిషన్ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఎలాంటి అనుమానాలు లేకుండా పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున మూడు ప్రధాన డిమాండ్లు:

1. సి ఈ సీ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి -- ఎన్నికల కమిషన్ పనితీరుపై లేవనెత్తబడిన ప్రశ్నలకు బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేయాలి.
2. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై పూర్తి పారదర్శకతతో స్వతంత్ర విచారణ జరపాలి -- ఓటర్ల పేర్ల నమోదు, తొలగింపు, పునరుద్ధరణ, ఫామ్ -6 మార్పులు, ఓటర్ల డేటా నిర్వహణకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరపాలి.
3. అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును నిర్ధారించాలి -- అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించకుండా, తొలగించబడిన అర్హులైన ఓటర్ల పేర్లను పరిశీలించి పునరుద్ధరించేలా పారదర్శకమైన విధానం అమలు చేయాలి.

కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ూ×= ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో గారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ అయితే ప్రకాష్ రెడ్డి , జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజాబాబు పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు దేవన్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శీను పిసిసి మెంబర్ చల్లూరు మధు మండల అధ్యక్షులు రామినేని రవీందర్,మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్లు

**-కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు**

**-బ్లాస్టింగ్‌తో ఇళ్లు బీటలు.. దుమ్ము, ధూళితో ప్రజలకు అవస్థలు**

**-నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**



జిన్నారం/ సెప్టెంబర్ 28 విజన్ ఆంధ్ర న్యూస్)లి జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 210లో నిర్వహిస్తున్న రాక్సాండ్, ఏఏఏ స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. క్రషర్ యూనిట్లు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని ఆరోపిస్తూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. క్రషర్ యూనిట్లలో రాత్రింబవళ్లు బ్లాస్టింగ్, రాళ్లను క్రషింగ్ చేయడం వల్ల భారీగా దుమ్ము, ధూళి వెలువడుతోందని తెలిపారు. దీంతో గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు పగుళ్లు వస్తున్నాయని, పెద్ద శబ్దాలు, ప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. క్రషర్ల నుంచి వెలువడుతున్న దుమ్ము, ధూళి పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలపై పడటంతో పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. వ్యవసాయ భూములపై దుమ్ము పేరుకుపోవడంతో పంటల దిగుబడిపై ప్రభావం పడుతోందని తెలిపారు. రహదారులపై క్రషర్ వాహనాల రాకపోకలతో కూడా దుమ్ము విపరీతంగా లేస్తోందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా రాయల్టీ పేరుతో అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నారనే ఆరోపణలు కూడా గ్రామస్థులు చేశారు. క్రషర్ యూనిట్ల నిర్వహణ, బ్లాస్టింగ్, రాయల్టీ చెల్లింపులు తదితర అంశాలపై సంబంధిత అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు తేలితే సంబంధిత క్రషర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు జరిగిన నష్టాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు.ఈ సీతారం యాదవ్, మల్లేష్, కుమార్, భజరంగ్ సింగ్, నరసింహ, గణేష్, చంద్రయ్య, పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ నగర్‌లో రూ.27 లక్షలతో సీసీ రోడ్లకు శ్రీకారం

**○దర్బార్ మైసమ్మ బస్తీలో అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన**

**○మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం: కూన శ్రీశైలం గౌడ్**

**○రోడ్ల నిర్మాణంతో మెరుగుపడనున్న బస్తీ వాసుల రాకపోకలు**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): రోడమేస్త్రి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్ (దర్బార్ మైసమ్మ బస్తీ)లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. బస్తీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.27 లక్షల నిధులు మంజూరు కావడంతో పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పనులకు శ్రీకారం చుట్టారు.

ప్రజల అవసరాలకే ప్రాధాన్యం

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం ద్వారా మౌలిక వసతులు బలోపేతానికి చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

రాకపోకలకు ఇక ఇబ్బందులు తగ్గనున్నాయి

రూ.27 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లతో బస్తీలోని అంతర్గత మార్గాలు మెరుగుపడి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. వర్షాకాలంలో మట్టి, బురదతో ఎదురవుతున్న ఇబ్బందులు తొలగి, వాహనదారులు, పాదచారులకు సౌకర్యం కలగనుందని స్థానికులు తెలిపారు.

స్థానికుల హర్షం

ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం లభించనుండటంపై దర్బార్ మైసమ్మ బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సీసీ రోడ్ల నిర్మాణంతో తమ బస్తీ రూపురేఖలు మారడంతో పాటు రోజువారీ రాకపోకలు సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమస్తా మధుసూదన్, బస్తీ వాసులు సత్యనారాయణ, ప్రసాద్, రమేష్, వేణు, శ్రీను, అలీతో పాటు కాంగ్రెస్ నాయకులు కాజా, బలరాం, రాజిరెడ్డి, రఘురెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 81 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకుండా వారంలోగా పూర్తి చేసి, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యంగా పరిగణించి, సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ది ప్యారడైజ్ సినిమాను వీక్షించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర, కేసీఆర్ ఫామ్ హౌస్ లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నారు.

భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని ఆనంద్ థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న ది ప్యారడైజ్ సినిమాను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సినిమా వీక్షిస్తూ ఆయన సరదాగాగడిపారు. సినిమాలో కేసీఆర్ గారి క్యారెక్టర్ తెరపై కనిపించిన సమయంలో “ఆయా షేర్” అంటూ ప్రేక్షకులు, అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ..కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో లేరు,ప్రజల గుండెల్లో ఉన్నారు. కేసీఆర్ పై ప్రజలకు, తెలంగాణ సమాజానికి ఉన్న అభిమానం ఏ స్థాయిలో ఉందో థియేటర్‌లో వినిపించిన కేరింతలే చెబుతున్నాయన్నారు.కేసీఆర్ గారి పాత్ర తెరపై కనిపించినప్పుడు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన చూస్తే ఆయన పట్ల ప్రజల్లో ఉన్న అనుబంధం, అభిమానం,ఈ మూడేండ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఏర్పడ్డ అవిశ్వాసం మరోసారి స్పష్టంగా తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల అనుభవాలు, సలహాలు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్, అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి, సౌకర్యాలు, రోజువారీ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల్లో చురుకుదనం పెంపొందించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ‘ఆరోగ్యంగా ఉండండి.. చురుకుగా ఉండండి’ అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1 వరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డే కేర్ సెంటర్ వయోవృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కేంద్రంలో భోజన సౌకర్యంతో పాటు ఆటలు, పరస్పర చర్చలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 60 ఏళ్లు పైబడిన వయోవృద్ధుల అనుభవాలు, సలహాలను జిల్లా అభివృద్ధిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మరిన్ని సౌకర్యాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. వయోవృద్ధులు సంరక్షణలో పిల్లలు లేదా ఇతరుల నుంచి వేధింపులు, సమస్యలు ఎదుర్కొంటే వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం ఆర్డీవోను ఆశ్రయించి దరఖాస్తు చేసుకోవచ్చని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సౌకర్యాలు సీనియర్ సిటిజన్లకు త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అత్యవసర సేవల కోసం వయో వృద్ధులు 14567 కంట్రోల్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీపీఆర్వో శ్రీనివాస్, సైబర్ సెల్ ఎస్సై, మున్సిపల్ కౌన్సిలర్ శారద, కోఆప్షన్ సభ్యురాలు రేణుక, డే కేర్ సెంటర్ కోఆర్డినేటర్ సంజీవరావు సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో మద్యం షాపుల ఇష్టారాజ్యం!

- రాత్రి 9 గంటలకే వైన్స్ బంద్.. బెల్ట్ షాపుల్లో మాత్రం విక్రయాల జోరు!
- క్వార్టర్‌పై రూ.40, బీరుపై రూ.50 అదనపు వసూలు
- సిట్టింగ్ షాపుల్లో అపరిశుభ్రత.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు









ముల్కనూర్, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో మద్యం దుకాణాల నిర్వహణపై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి 9 గంటలకే వైన్స్ దుకాణాలు మూతపడుతున్నప్పటికీ, బెల్ట్ షాపుల్లో మాత్రం మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిల్‌పై రూ.40, బీరుపై రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

ప్రభుత్వ అనుమతితో నిర్వహిస్తున్న మద్యం దుకాణాల్లో నిర్ణీత వేళలు, నిబంధనలు అమలు కావాల్సి ఉండగా, బెల్ట్ షాపుల్లో విక్రయాలపై నియంత్రణ కొరవడిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక వైన్స్ దుకాణాలు మూతపడిన తర్వాత కూడా బెల్ట్ షాపుల్లో మద్యం అందుబాటులో ఉండటంపై పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అదనపు ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. మరోవైపు, మద్యం దుకాణాలకు అనుబంధంగా కొనసాగుతున్న సిట్టింగ్ షాపుల్లో అపరిశుభ్రత నెలకొందని, పరిసరాల పరిశుభ్రత, వినియోగదారులకు కనీస సౌకర్యాల కల్పన విషయంలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పలువురు అంటున్నారు. సిట్టింగ్ షాపుల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పర్యవేక్షించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్యం విక్రయాల వేళలు, బెల్ట్ షాపుల నిర్వహణ, అధిక ధరల వసూళ్లు, సిట్టింగ్ షాపుల్లో పారిశుద్ధ్య పరిస్థితులపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ముల్కనూర్‌లో మద్యం దుకాణాల నిర్వహణపై వస్తున్న ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, వాస్తవాలను వెల్లడిస్తారా? నిబంధనల అమలుపై పర్యవేక్షణ చేపడతారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.



# అల్లం వారి కుంటను రక్షించాలని కోరుతూ కలెక్టర్ కు వినతిపత్రం



జన్నారం, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : అల్లం వారి కుంటను రక్షించాలని కోరుతూ రేండ్లగూడ గ్రామస్తులు కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం అందజేశారు. జన్నారం మండలానికి చెందిన రేండ్ల గూడ గ్రామంలోని సర్వే నంబర్ 160, 161లో ఉన్న 24 ఎకరాల అల్లం వారి కుంటను గ్రామంలోని కొంత మంది కబ్జాకోరులు ఆ భూమిని కబ్జా చేశార ని ఈ విషయంపై గ్రామస్తులు ఆరు రోజులు రిలే నిరాహార దీక్ష చేసి సోమవారంరోజున జిల్లాకేంద్రం లో నిర్వహించే ప్రజావాణిలో గ్రామస్తులు కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ స్పందించి జాయింట్ కలెక్టర్ ను అక్కడికి పంపి సర్వే చేయించి నివేదిక ఇవ్వమని ఇవ్వమని తెలి పినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి తిరుప తి, సముద్రాల శంకర్, ఆకుల మధు, బాల్ల సుధాక ర్, అల్లం సురేష్, తదితరులు పాల్గొన్నా రు..





# ప్రజావాణికి విశేష స్పందన

ముధోల్:28సెప్టెంబర్:విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది.సోమవారం ఎంపీడీవో లవ కుమార్ అధ్యక్షతనలో ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయా శాఖల అధికారులచే నిర్వహించగా ముధోల్, విట్టోలి గ్రామస్తులు విట్టోలి గుట్ట పైన ఉన్న దత్తాత్రేయ మందిరానికి భక్తులు లేగ దూడలతో మొక్కులను చెల్లించుకుంటున్నారన్నారు.వాటి నిర్వహణకు గోశాల కోసం శాశ్వత షెడ్డును మంజూరు చేయాలని దరఖాస్తును అధికారులకు అంద జేశారు. అదేవిధంగా భూ సమస్య లు, పింఛన్లు,రేషన్ కార్డులు, ఇళ్ల స్థలా లు, పారిశుద్ధ్యం, తాగునీ రు, విద్యుత్ తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. మం డల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రాతపూర్వ కంగా సమస్యలపై ఫిర్యాదు చేసిన ట్లయితే పరిశీలించి పరిష్కారమవు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సెంట్రలైజ్డ్ కిచెన్ ధ్వారా విద్యార్థులకు అల్పాహారం, భోజనం అందించాలి

**- ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్**

జన్నారం, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : సెంట్రలైజ్డ్ కిచెన్ పథకం ధ్వారా జన్నారం మండలంలోని వి ద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అం దించాలని నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్ సోమవారం రోజు న జిల్లాకేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మంలో కలెక్టర్ కుమార్ దీపక్ ను కలిసి వినతిప త్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ జిల్లాలోని మిగతా మండలాల విద్యా ర్థులకు సెంట్రలైజ్ కిచెన్ పథకం ధ్వారా ఎలాగైతే హల్పాహారం, భోజనం సప్లై చేస్తున్నారో అదే విధం గా జన్నారం మండల విద్యార్థులకు అందించడం లో జిల్లా అధికారులు ఎందుకు వివక్ష చూపిస్తున్నా రో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప క్క జిల్లాలకు ఎలాగైతే టిఫిన్, మధ్యాహ్నం భోజ నం పంపిణీ చేస్తున్నారో అదేవిధంగా వెంటనే జ న్నారం మండలంలో ఉన్న విద్యార్థులకు సైతం అదేవిధంగా పంపిణీ ప్రారంభించాలని లేని పక్షంలో మండలంలోని విద్యార్థులతో కలసి అన్ని సంఘాల ను కలుపుకొని దశల వారిగా ఉద్యమాలకు పిలు పునిస్తామని హెచ్చరించారు.



# రవీంద్ర భారతి ముట్టడికే తరలుదాం, తాడో పేడో తేల్చుకుందాం.

## కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు రాజు

జన్నారం, సెప్టెంబర్ 28 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ ఉద్యమ ధూం దాం కళాకారులంతా సెప్టెంబర్ 30 న రవీంద్ర భారతి ముట్టడికి తరలి తాడో పేడో తే ల్చుకుందామని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు కొండుకూరి రాజు పిలు పునిచ్చారు. సోమవారంరోజున జన్నారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్స రాలనుండి శాంతియుతంగా ఎందరో ఎమ్మెల్యేల ను, ఎంపీ, మంత్రులను కలిసినా నిమ్మకు నీరెత్తని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పట్టించుకోవడం లే దని అయన ఆవేదన వ్యక్తంచేశారు. నిజమైనా కళాకారులమందరం ఈ రోజు ఎలాంటి పనీ పాట లేకుండా పూటగడవని విధంగా రోజులు గడుపు తున్నామని ఈ నెల 30 నా చేస్తున్నా రవీంద్ర భా రతి ముట్టడికి ఐతే ఉద్యోగాలు వచ్చుడా లేదా కళాకారులు చచ్చుడా తెలిపోతుందని అన్నారు. ప్రభుత్వాలు ఈ రెండు నాలుకల ధోరణిని ఇకనై నా మానుకొని మాకు ఉద్యోగాలు ఇవ్వకపోతే మేము చేసే ఈ రవీంద్ర భారతి ముట్టడిలో ఎలాం టి ప్రాణ నష్టం కలిగిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చ రిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలం గాణ ఉద్యమ ధూం దాం కళాకారులు లింగంపల్లి రాజలింగం ,అవునూరి సత్తయ్య,మర్యకోలా శ్రావ ణ్,లింగంపెల్లి శ్రావణి,లింగంపెల్లి మనోజ్ కుమా ర్,గూడ రాజేందర్,కొల్లూరురి రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎం.ఏ. లతీఫ్‌కు అవకాశం ఇవ్వాలి

భైంసా : సెప్టెంబర్ 28 : విజన్ ఆంధ్ర : భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి త్వరలో ఖాళీ కానున్న నేపథ్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మంచిర్యాల జిల్లా పరిశీలకుడు ఎం.ఏ. లతీఫ్‌కు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ముధోల్ నియోజకవర్గ సేవాదళ్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు భైంసాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు ఆత్మారాం, భైంసా మండల అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ వచ్చే నెల 23న మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఖాళీ కానుందని తెలిపారు. ఎం.ఏ. లతీఫ్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారని, కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. 2023లో పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడినప్పటికీ లతీఫ్ మాత్రం పార్టీని వీడకుండా కాంగ్రెస్ జెండాను కొనసాగిస్తూ ప్రజల్లో పనిచేస్తున్నారని అన్నారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఎం.ఏ. లతీఫ్‌కు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పిస్తే ముధోల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని తెలిపారు. ఆయనకు అవకాశం కల్పించకపోతే ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు చేపడతామని సేవాదళ్ నాయకులు హెచ్చరించారు.



# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తీరుపై కాంగ్రెస్ నిరసన

నిర్మల్ : సెప్టెంబర్ 28: విజన్ ఆంధ్ర : కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని వారు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పనితీరుపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని నాయకులు పేర్కొన్నారు.



# తొర్రూర్ మాక్ పార్లమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తొర్రూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 28(విజన్ ఆంధ్ర ) : జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్‌లో నిర్వహించిన మాక్ పార్లమెంటరీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మాక్ పార్లమెంట్‌ను వీక్షించి, వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ముఖ్య అతిథిగా విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్లమెంటరీ విధానం, నాయకత్వ బాధ్యతలు మరియు ప్రజా సమస్యలపై చర్చించే విధానంపై విలువైన సూచనలు అందించడం జరిగింది. విద్యార్థులు స్పీకర్, మంత్రులు, సభ్యుల పాత్రలను పోషిస్తూ ప్రశ్నోత్తరాలు, చర్చలు, ప్రజా సమస్యల ప్రస్తావన వంటి అంశాలను ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడం అభినందనీయం.

ఇలాంటి మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భూసాని జయమ్మ ఉప్పలయ్య గారు కూడా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం, వారి భవిష్యత్ లక్ష్యాలకు అండగా నిలవడం, విద్యా రంగ అభివృద్ధికి తోడ్పడటం నా బాధ్యతగా భావిస్తున్నాను. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జెడ్పిహెచ్ఎస్ తొర్రూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు.

# రుజువులు చూపండి.. లేదంటే న్యాయచర్యలు తప్పవు



## - చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి సెప్టెంబర్ 28 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి 6వ వార్డు కౌన్సిలర్ రజిత తనపై, తన భర్త దావ రమేష్‌పై చేసిన ఆరోపణలను మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి తీవ్రంగా ఖండించారు. ఆరోపణలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా చూపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఒక రోజు సమయం ఇచ్చినా ఇప్పటివరకు ఏ ఒక్క ఆరోపణకు ఆధారాలు చూపలేదన్నారు. 6వ వార్డు ఆర్పీకి సంబంధించిన వ్యవహారంతో తమకు ఎలాంటి సంబంధం లేదని దావ స్వాతి స్పష్టం చేశారు. ఆ అంశం పూర్తిగా మెప్మా విభాగానికి సంబంధించినదని తెలిపారు. సదరు ఆర్పీ వ్యవహారంపై అధికారులు గత కొన్ని నెలలుగా విచారణ జరిపి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఆర్పీ విషయంలో తమ ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు.

అదేవిధంగా కౌన్సిలర్ రజితను కాంగ్రెస్ పార్టీలో చేరాలని తన భర్త ఒత్తిడి చేశారని, బెదిరించారని చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని దావ స్వాతి పేర్కొన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించి ఏ ఒక్క ఆధారమైనా చూపిస్తే తాము ఎలాంటి చర్యలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

రజితకు మరో రోజు సమయం ఇస్తున్నామని, ఈలోగా చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని దావ స్వాతి కోరారు. ఆరోపణలను నిరూపించడంలో విఫలమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హెచ్చరించారు.

ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన 6వ వార్డు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నిరాధార ఆరోపణలకు సమయం కేటాయించే బదులు వార్డు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తే మంచిదని కౌన్సిలర్ రజితకు సూచించారు.

ఈకార్యక్రమంలో డికొండ పద్మ, చింతల వసంత,కంకటి ప్రణీత, దామెర విజయ, నీలి హారిక, వంశీ, ఎండి నిజాం , రామ్మూర్తి,, నాయకులు డికొండ రాజలింగ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నెల్లి రమేష్, దామెర శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, కంకటి శ్రీనివాస్,




# పందిల్ల గ్రామంలో ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 28 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామ స్టేజి వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలను గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో పందిల్ల ప్రాథమిక పాఠశాల స్టేజ్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ స్కూల్ వర్కింగ్ స్టాఫ్ గా ఎన్నిక కాబడిన తాడూరి జాహ్నవి మరియు తాడూరి లక్ష్మీలను అభినందనలు తెలిపి సన్మానించారు. అనంతరం సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ పందిల్ల గ్రామ ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభించడం సంతోషకరమని రాబోయే రోజుల్లో పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని తోడ్పడునందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి అంగడి స్థలం ఎక్కడ?

- 1972లో గ్రామాభివృద్ధికి ఇచ్చిన రెండు ఎకరాలు..

**నేటికీ తేలని హక్కులు**

- కోర్టు తీర్పు ఉన్నా అమలుకు నోచుకోని వైనం..

**ప్రజావాణిలో దరఖాస్తు చేసినా స్పందన కరవు**





మల్లంపల్లి సెప్టెంబర్ 25 (విజన్ ఆంధ్ర ): గ్రామాభివృద్ధి కోసం దశాబ్దాల క్రితం దాతృత్వంతో అందించిన విలువైన భూమి నేడు ఎవరి ఆధీనంలో ఉందనే ప్రశ్న మల్లంపల్లి ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. 1972లో గ్రామానికి చెందిన పట్వారి రామనాథం అంగడి సంత నిర్వహణ కోసం సర్వే నంబర్ 1లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న తన రెండు ఎకరాల స్థలాన్ని గ్రామానికి అందించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఆ స్థలం కోట్లాది రూపాయల విలువ చేస్తుందని చెబుతున్నారు.

### గ్రామాభివృద్ధి కోసం భూమి దానం

1972లో జాతీయ రహదారికి ఇరువైపులా అంగడి సంత నిర్వహించడం వల్ల భద్రతాపరమైన సమస్యలు తలెత్తడంతో పోలీసుల సూచనల మేరకు గ్రామపంచాయతీ రామనాథం అందించిన స్థలంలో సంత నిర్వహణ ప్రారంభించినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామ అవసరాల కోసం అప్పట్లో అందించిన రెండు ఎకరాల స్థలం కాలక్రమంలో కీలకమైన భూమిగా మారింది.

### 2010లో వివాదం.. 16 మందికి జైలు

ఈ స్థలంపై 2010లో వివాదం తలెత్తి తీవ్ర స్థాయిలో గొడవలు జరిగినట్లు గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి 16 మంది గ్రామస్తులు జైలుకు వెళ్లిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం పోలీసు కేసులు, కోర్టు వివాదాలు కొనసాగుతూ సుదీర్ఘకాలం ఈ భూమి వ్యవహారం న్యాయస్థానాల పరిధిలోనే కొనసాగింది.

### 2016 తీర్పు తర్వాతైనా..

2016లో కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా రెండు ఎకరాల స్థలానికి సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సర్వే నంబర్ 1లో మొత్తం 9 ఎకరాల 2 గుంటల భూమి ఉండగా, అందులో గ్రామపంచాయతీకి అప్పగించిన రెండు ఎకరాలను అధికారికంగా గుర్తించి పంచాయతీ ఆధీనంలోకి తీసుకురావాల్సి ఉందనే వాదన వినిపిస్తోంది.

### కోర్టు ఆదేశాలు అమలెప్పుడు?

కోర్టు ఉత్తర్వులు వెలువడి సంవత్సరాలు గడుస్తున్నా సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్థలాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దులు నిర్ణయించి గ్రామపంచాయతీకి అప్పగించకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నలు సంధిస్తున్నారు. కోర్టు ఆదేశాలు అమలు కాకపోవడానికి కారణాలేమిటో అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నారు.

### ప్రజావాణిలో దరఖాస్తు

మల్లంపల్లి గ్రామపంచాయతీకి చెందిన రెండు ఎకరాల స్థలాన్ని ప్రజల ముందు ఉంచాలని, కోర్టు ఆదేశాలను అమలు చేసి స్థలాన్ని పంచాయతీకి అప్పగించాలని కోరుతూ గ్రామస్తులు ములుగు జిల్లా ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. ఈ నెల 17న మల్లంపల్లిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోనూ ఇదే అంశంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

### దరఖాస్తుపై చర్యలేవీ?

ప్రజావాణిలో దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు కార్యాచరణ కనిపించకపోవడంతో గ్రామస్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### అధికారులే తేల్చాలి

రామనాథం గ్రామ ప్రయోజనాల కోసం అందించినట్లు చెబుతున్న రెండు ఎకరాల భూమి ప్రస్తుతం గ్రామపంచాయతీ ఆధీనంలో ఉందా.. ఇతరుల ఆక్రమణలో ఉందా అనే విషయాన్ని అధికారులు అధికారిక రికార్డులు, కోర్టు ఉత్తర్వులు, క్షేత్రస్థాయి సర్వే ఆధారంగా స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. భూమి ఆక్రమణలో ఉంటే ఎవరి ఆధీనంలో ఉందో కూడా అధికారులు నిగ్గు తేల్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### కొత్త మండలానికి భూమి కొరత

2023లో మండలంగా ఏర్పడిన మల్లంపల్లిలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు, అభివృద్ధి నిర్మాణాలకు అవసరమైన ప్రభుత్వ స్థలాల కొరత ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన విలువైన పంచాయతీ స్థలాన్ని రక్షించి ప్రజాప్రయోజనాలకు వినియోగించాలని కోరుతున్నారు.

### మంత్రి ప్రత్యేక చొరవ చూపాలి

ఈ వ్యవహారంపై జిల్లాకు చెందిన మంత్రి ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సర్వే చేయించి రెండు ఎకరాల స్థలానికి స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని ప్రజలు కోరుతున్నారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేసి స్థలాన్ని గ్రామపంచాయతీకి అప్పగించడంతో పాటు భూమి ప్రస్తుత స్థితిపై ప్రజలకు అధికారికంగా వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.

1972లో గ్రామం కోసం ఇచ్చిన స్థలం.. 2026లోనూ ప్రశ్నార్థకంగానే మిగలడం వెనుక అసలు కారణమేంటి? అధికారుల విచారణతోనే ఈ ప్రశ్నకు సమాధానం లభించాల్సి ఉంది.